

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శనివారం 13-06-2026 పేజీలు : 16


## రాజారెడ్డి ని పలకరించిన డిప్యూటీ సీఎం పవన్

తిరుపతి, మే 12 : ఎన్డీఏ రెండేళ్ల పాలన విజయవంతంగా ముగిసిన సందర్భంగా తిరుపతిలో జరిగిన విజయోత్సవ సభకు విచ్చేసిన పవన్ కళ్యాణ్ రేణిగుంట విమానాశ్రయంలో జనసేన పార్టీ తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డిని ఆప్యాయంగా పలకరించారు. శుక్రవారం డామినేడు సమీపంలో జరిగిన ఎన్డీఏ విజయోత్సవ సభకు హాజరయ్యేందుకు వచ్చిన పవన్ కళ్యాణ్ ను రాజారెడ్డి రేణిగుంట విమానాశ్రయంలో కలిసి జనసేన పార్టీ బలోపేతం, జనసేన పార్టీ జిల్లా కమిటీ మార్పులు చేర్పులు, ఇంకా పలు అంశాలపై రాజారెడ్డి పవన్ కళ్యాణ్ కు వివరించారు. మంగళగిరిలో త్వరలో జరగబోయే జనసైనికుల రాష్ట్రస్థాయి సమావేశంలో గుర్తు చేయమని పవన్ కళ్యాణ్ రాజారెడ్డికి సూచించినట్లు సమాచారం.



# విద్య అభివృద్ధికి ప్రభుత్వం కృషి

→ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

→ మహాత్మ జ్యోతిబా పూలే వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపన



బెల్లంపల్లి, జూన్ 12 విజన్ ఆంధ్ర : ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.

తాండూర్ మండల కేంద్రంలో విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే వసతి గృహ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, ఎమ్మెల్యే గడ్డం వినోద్, తహసిల్దార్ జ్యోత్స్న, ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్‌సీవో బాల భాస్కర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాండూర్ మండలంలో రూ. 1.95 కోట్ల ఎస్‌డిఎఫ్ నిధులతో వసతి గృహ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందిస్తున్నామని తెలిపారు. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో

## న్యాయ విజ్ఞాన సదస్సు

→ సెక్రెటరీ ఏ.శ్రీదేవి

12 పేజీలో...

## రైతులకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం :ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

12 పేజీలో...



## "పొదల్లో కూరుకుపోయిన బీఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజ్..

→ పునరుద్ధరణకు నోచుకోని ప్రభుత్వ ఆస్తి

→ అరకొర సిగ్నల్ తో వినియోగదారులు దూరం

2 పేజీలో...

# విజన్ ఆంధ్ర కథనానికి స్పందన

→ మహానగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

→ విజన్ ఆంధ్రలో కథనం ప్రచురితమైన వెంటనే అధికారుల కదలిక

→ ప్రత్యేక సిబ్బందితో డ్రైనేజీ లైన్లు శుభ్రపరిచిన అధికారులు

→ కాలనీ అధ్యక్షుడి పర్యవేక్షణలో వేగంగా పనులు పూర్తి

→ సమస్య పరిష్కారంపై స్థానికుల హర్షం.. వాటర్ వర్క్స్ అధికారులు, విజన్ ఆంధ్ర దినపత్రికకు కృతజ్ఞతలు





డ్రైనేజీ ఓవర్‌ఫ్లోతో మహానగర్ కాలనీ అతలాకుతలం

విజన్ ఆంధ్ర

జీడిమెట్ల, జూన్ 12 (విజన్ ఆంధ్ర): విజన్ ఆంధ్ర దినపత్రికలో ఇటీవల ప్రచురితమైన "డ్రైనేజీ ఓవర్‌ఫ్లోతో మహానగర్ కాలనీ అతలాకుతలం" కథనానికి అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. శుక్రవారం సంబంధిత శాఖ అధికారులు సమస్యాత్మక ప్రాంతాన్ని సందర్శించి, ప్రత్యేక సిబ్బందిని రంగంలోకి దించి డ్రైనేజీ సమస్యను పూర్తిగా పరిష్కరించారు. కాలనీలోని ప్రధాన రహదారులపై మురుగునీరు నిల్వ ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం విజన్ ఆంధ్ర కథనం ద్వారా వెలుగులోకి రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

6 పేజీలో...



## ఉపాధి హామీ శ్రామికులకు ఫలహారం

బొంరాస్ పేట్, ఏప్రిల్ 12(విజన్ ఆంధ్ర ):బొంరాస్ పేట్ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో జిరాంజి ఉపాధి హామీ పథకం పైన ఎనిమిది తండాలో ఉపాధి హామీ శ్రామికులకు ఫలహారం మరియు తేనీరు అందించడం జరిగింది అందులో భాగంగా ఉపాధి హామీ పథకంపై అవగాహన జరపడం జరిగింది ఈ పథకం ఇకమీదట 125 రోజులు పనిదినాలు కల్పించడం జరుగుతుందని వివరించడం జరిగింది దీనిలో భాగంగా ఉపాధి హామీలో ఏ ఏ పనులు మనకు సౌలభ్యంగా ఉంటాయి మనకు వ్యవసాయదారులకు లాభసాటిగా ఉండే పనులు చేసుకోవాలని వివరించడం జరిగింది ఇందులో పాల్గొన్నవారు భాజపా మాజీ రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు బాబాయ నాయుడు మరియు భాజపా మాజీ మండల అధ్యక్షులు నర్సింలు గారు సీనియర్ నాయకులు నాగు రావు గారు. మండల వీర శైవ సమాజం అధ్యక్షులు ఉప్పు జగదీశ్వర్ గారు కార్యకర్తలు దశరథ్ మరియు సంతోష్ గారు పాల్గొనడం జరిగింది.

## సింగరేణి కార్మికులతో మమేకమైన శాసన మండలి ప్రతిపక్షనేత మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి.



భూపాలపల్లి జిల్లా జూన్ 12 (విజన్ ఆంధ్ర ) కేటీకే ఐదవ గని లో మాజీ స్పీకర్ మధుసూదనాచారీ పర్యటించారు.. క్యాంటీన్, డిస్పాచ్, మ్యాన్ రైడింగ్ తదితర ప్రాంతాలను సందర్శిస్తూ కార్మికులతో ముచ్చటించారు.. వారి సమస్యలపై ఆరా తీసారు.. నీటి సమస్య ఉ ందని కార్మికులు మధుసూదనాచారి దృష్టికి తీసుకురాగా వెంటనే సింగరేణి జనరల్ మేనేజర్ గారికి కాల్ చేసి నీటి సమస్యను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు.

భూపాలపల్లి పట్టణంలో మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు హాజరు కానున్న సింగరేణి సదస్సుకు కార్మికులను ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో ఎదీ+ఖూ నాయకులు దేవరకొండ మధు, ముద్దసాని కిరణ్, జరుపుల కిషన్, వనం అనిల్, అరిగే సుధాకర్, క్రిష్ణ, బుర్ర కొమురయ్య , పులి మధు కార్మికులు పాల్గొన్నారు..

## మొక్కలతో... సమాజం పచ్చని తివాచీ పరిచినట్లుగా కనిపించాలి

### -కాలేశ్వరం జోన్ ఫారెస్ట్ చీఫ్ డాక్టర్ ప్రభాకర్



కాటారం, జూన్ 12 (విజన్ ఆంధ్ర) : రానున్న వానాకాలంలో మొక్కలను విరివిగా నాటాలని తద్వారా సమాజం పచ్చని తివాచీ పరిచినట్లుగా కనిపించాలని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సిసిఎఫ్ డాక్టర్ ప్రభాకర్ కోరారు. మొక్కల పెంపకం పసిపిల్లల పెంపకంతో సమానమని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో సమాజం లోని పరిసరాలు పచ్చదనంతో పరిఢవిల్లాలని కాళేశ్వరం జోన్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ పి ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం అటవీశాఖ రేంజ్ పరిధిలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, మహాదేవపూర్ ఫారెస్ట్ డివిజనల్ అధికారి సందీప్, కాటారం రేంజర్ జె స్వాతిలతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కాటారం కేంద్రీయ నర్సరీలోని మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. . పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థలు, ఇండ్లు, తదితర ఖాళీ మైదాన స్థలాలలో మొక్కలను విరివిగా నాటడం వల్ల రాబోయే రోజుల్లో స్వచ్ఛమైన గాలి ఆక్సిజన్ లభిస్తుందని పేర్కొన్నారు. మొక్కల పెంపకానికి అటవీశాఖ తో పాటు ఇతర శాఖల అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తుందని వివరించారు. అలాగే దామరకుంట అటవీ ప్రాంత ప్లాంటేషన్ పనులను, ట్రెంచ్ కందకాలను పరిశీలించారు. అటవీ సంపదను కాపాడాల్సిన అవసరం అధికారులతో పాటు ప్రజల పైన కూడా ఉందని గుర్తు చేశారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఆయన వెంట అధికారుల బృందం లో కాటారం , దామరకుంట అటవీ శాఖ సెక్షన్ అధికారులు డీ ఆర్వో హెచ్ సురేందర్, పి చంద్రశేఖర్, బీట్ అధికారులు రాజేందర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ కేజీబీవి పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బొజ్జు



ఉట్నూర్, జూన్ 12, (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యే బొజ్జు ను ఘన స్వాగతం పలికారు. పూజ కార్యక్రమాల తరువాత త్వరితగతిన నాణ్యతతో తరగతి గదులు నిర్మించాలని కాంట్రాక్టర్ కు ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్రంలో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

### - ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజలు సమాయత్తం కావాలి

### - సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య

కుకునూరుపల్లి, జూన్ 12, విజన్ ఆంధ్ర : పర్యావరణ పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని స్థానిక సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీల కోసం ఏర్పాటు చేసిన అల్పాహారం పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాంప్రసాద్ పాల్గొని, కూలీలకు ఆహారం, మజ్జిగను అందించి, సర్పంచ్ కృషిని అభినందించారు. ఉపాధి హామీ కూలీలు స్వయంగా చెట్ల ఆకులతో తయారు చేసుకున్న ఇస్తారాకులలో ఆహారాన్ని తిన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత గ్రామం తయారు కావాలంటే ప్రజల తోడ్పాటు ఎంతో అవసరమని వ్యాఖ్యానించారు. ప్లాస్టిక్ ప్లేట్లలో భోజనం చేయడం ద్వారా ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్లాస్టిక్ ని నిషేధించాలంటే కేవలం ప్రభుత్వమే కాకుండా, ప్రజలు కూడా ప్లాస్టిక్ వాడకం పట్ల వచ్చే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. రానున్న రోజుల్లో కుకునూరుపల్లి మేజర్ గ్రామ పంచాయతీ లో ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించేందుకు ప్రజలు సమాయత్తం కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఉపసర్పంచ్ దొంతి సత్తయ్య, మాజీ సర్పంచ్ రెడ్డమైన కనకయ్య, వార్డు సభ్యులు ప్రేమలత, లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి స్వప్న, కారోబార్ శ్రీధర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజయ్య, పంచాయతీ సిబ్బంది రాజు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

## "పొదల్లో కూరుకుపోయిన బీఎస్ఎన్ఎల్ ఎక్స్చేంజ్..

### - పునరుద్ధరణకు నోచుకోని ప్రభుత్వ ఆస్తి

### - అరకొర సిగ్నల్ తో వినియోగదారులు దూరం

మర్పల్లి, జూన్ 12 (విజన్ ఆంధ్ర):ఒకప్పుడు బీఎస్ఎన్ఎల్ అంటేనే విశ్వసనీయ సేవలకు మారుపేరు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ల్యాండ్‌లైన్ ఫోన్ అయినా, ఇంటర్నెట్ సేవలైనా బీఎస్ఎన్ఎల్‌దే ఆధిపత్యం. ఇంట్లో బీఎస్ఎన్ఎల్ కనెక్షన్ ఉండటం గర్వకారణంగా భావించే రోజులు ఉండేవి. అయితే కాలక్రమేణా ప్రైవేట్ టెలికాం సంస్థల పోటీ పెరగడంతో ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ వెనుకబడిపోయింది.ప్రస్తుతం మర్పల్లి మండలంలో బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనేక గ్రామాల్లో సిగ్నల్ సరిగా అందకపోవడం, కాల్స్ మధ్యలో కట్ అవడం, ఇంటర్నెట్ సేవలు నత్తనడకన సాగడం వంటి సమస్యలు వినియోగదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. బీఎస్ఎన్ఎల్‌పై మక్కువతో సేవలు కొనసాగించాలని భావిస్తున్న వారు కూడా సిగ్నల్ సమస్యల కారణంగా ఇతర నెట్‌వర్క్‌ల వైపు మొగ్గు చూపాల్సిన పరిస్థితి



ఏర్పడింది.అయితే తక్కువ ధరల్లో రీచార్జ్ ప్లాన్లు, అధిక డేటా సదుపాయం ఉండటంతో ఇప్పటికీ సామాన్య ప్రజల్లో బీఎస్ఎన్ఎల్‌కు ఆదరణ ఉ ంది. నాణ్యమైన సిగ్నల్, మెరుగైన సేవలు అందితే మళ్లీ బీఎస్ఎన్ఎల్ సిమ్ కార్డులను వినియోగించేందుకు సిద్ధంగా ఉన్నామని పలువురు వినియోగదారులు చెబుతున్నారు.మర్పల్లి మండల కేంద్రంలో ఉన్న బీఎస్ఎన్ఎల్ కార్యాలయం నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. ఒకప్పుడు టెలికాం సేవలకు కేంద్రబిందువుగా ఉన్న బీఎస్ఎన్ఎల్ ఎక్స్చేంజ్ ప్రస్తుతం పూర్తిగా పొదలు, చెత్తాచెదారంతో నిండిపోయి శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి నెలకొంది.కార్యాలయ ఆవరణలో అడవి మొక్కలు పెరిగిపోవడంతో భవనం కనిపించని స్థితికి చేరింది. భవనం చుట్టూ పరిశుభ్రత లేకపోవడం, నిర్వహణ పూర్తిగా లోపించడం వల్ల ఎప్పుడైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తిని కాపాడాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే మర్పల్లి మండలంలో బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ సమస్యలతో వినియోగదారులు ఇబ్బందులు పడుతుండగా, కార్యాలయం కూడా శిథిలావస్థకు చేరుకోవడం ఆ సంస్థ పరిస్థితికి అద్దం పడుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బీఎస్ఎన్ఎల్ ఎక్స్చేంజ్ ఆవరణలో పెరిగిన పొదలను తొలగించి, భవనానికి మరమ్మతులు చేపట్టి, కార్యాలయాన్ని పునరుద్ధరించాలని మండల ప్రజలు కోరుతున్నారు. బీఎస్ఎన్ఎల్ టవర్ల పనితీరు మెరుగుపరచడం, సిగ్నల్ సమస్యలను పరిష్కరించడం, ఇంటర్నెట్ సేవలను బలోపేతం చేయడం వంటి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో గ్రామీణ ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ వినియోగం మరింత తగ్గే ప్రమాదం ఉందని అభిప్రాయపడుతున్నారు.



# మండల ఉప సర్పంచుల కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులుగా ఆవులమందా శివశంకర్ ఏకగ్రీవ ఎన్నిక**

నందిగామ:జూన్ 12(విజన్ ఆంధ్ర న్యూస్): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల ఉప సర్పంచుల సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షులుగా చేగూర్ గ్రామ ఉప సర్పంచ్ ఆవులమంద శివశంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా ఎడ్ల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శులుగా సారా వెంకటేష్ గౌడ్,గోపాల్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా జంగ మల్లేష్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శివశంకర్ మాట్లాడుతూ ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్ నాయక్,సిద్దయ్య యాదవ్, ప్రభాకర్, రాజు, నాగయ్య,చిర్రా లక్ష్మయ్య శేఖర్ సంధ్యారాణి,రాము నాయక్,యాదయ్య, విక్రమ్ రెడ్డి, హరిత రాజ్, అనిల్ బేబీ,శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా జక్కు సుష్మ

జన్నారం, జూన్ 12 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం రా ష్ట్ర కార్యదర్శిగా జన్నారం మండల కేంద్రానికి చెం దిన పొనకల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మ అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఈ.సీ మెంబర్ గా జన్నారం మండల కేంద్రానికి చెం దిన ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పోనక ల్ గ్రామ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ లను శుక్రవారంరోజున ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షు డు అమరవాది లక్ష్మీనారాయణ నియమించారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం నా యకులు, వైశ్య కుల సోదర సోదరీమణులు పలు వురు జక్కు సుష్మ భూమేష్ లను అభినంద నలు తెలిపారు.

## నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచరాదు

**- బండవెల్కిచర్లలో నీటి నిల్వలు పరిశీలిస్తున్న వైద్యాధికారి, సర్పంచి.**

కుల్కచర్ల, జూన్, 12 (విజన్ ఆంధ్ర) : ఇళ్లల్లోని ట్యాంకులు, సంపుల్లో ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచరాదని కుల్కచర్ల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్, బండవెల్కిచర్ల గ్రామ సర్పంచి శ్రీనివాస్ తెలిపారు. డ్రై డే ఫ్రైడే సందర్భంగా కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామంలో పర్యటించారు. వారు మాట్లాడుతూ... డబ్బాలు, ట్యాంకుల్లో ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచటం ద్వారా దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. దీంతో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాప్తి చెందవచ్చునని వివరించారు. అందుకే ప్రజలు తమ ఇళ్ల దగ్గర ఎక్కువ రోజులు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- మండల వ్యవసాయ అధికారి నరసింహారావు**



ఏన్కూరు, జూన్ 12(విజన్ ఆంధ్ర): ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎ.నరసింహారావు అన్నారు. మండల పరిధిలోని ఆరికలయపాడు గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. ఎల్‌నినో ప్రభావం, పంటల వైవిధ్యకరణ, ప్రాముఖ్యత, పంట అవశేషాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలు, నానో ఎరువుల వినియోగం, సమతుల్య ఎరువుల వినియోగం, నకిలీ విత్తనాల గుర్తింపు మరియు నివారణ చర్యలు, పచ్చిరొట్ట ఎరువుల విత్తనాల ప్రయోజనాల గురించి వివరించారు. రైతులు పెసర, మినుములు, అపరాల పంటల సాగును ప్రోత్సహించాలని, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆయకట్టు ప్రాంతాల్లో నీటి వసతి లేని రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండి అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిగణనలోకి తీసుకుని పంటల సాగు చేపట్టాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రతి రైతు తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె.కమలాకర్, రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ స్థలం ఆక్రమణను అడ్డుకొని చర్యలు తీసుకోవాలి

**--బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీప నర్సింలు.**

**--మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ లు.**



తాండూరు, జూన్ 12 (విజన్ ఆంధ్ర) తాండూరు పట్టణం మాల్రెడ్డిపల్లి శివారులోని సర్వే నెం.52 మున్సిపల్ భూమిపై అక్రమ ఆక్రమణలను అడ్డుకొని, మున్సిపల్ ఆస్తిని రక్షించుటకు తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపాల్ పరిధిలోని వార్డ్ నెం.6 మున్సిపల్ కౌన్సిలర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీప నర్సింలు, కౌన్సిలర్లు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాకేష్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల్రెడ్డిపల్లి గ్రామ శివారులోని సర్వే నెం.52లో గల మొత్తం ఎకరాలు 13--12 గుంటల భూమి మున్సిపల్ కౌన్సిల్ తాండూరు యాజమాన్యానికి చెందినదని, ఈ భూమిని మున్సిపల్ సంస్థ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 202/1964, తేదీ 05-05-1964 ద్వారా కొనుగోలు చేసిందని తెలిపారు. ఈ భూమిలో కొంత భాగం మున్సిపల్ భవనాలు, విద్యుత్ శాఖ మరియు రాఘవేంద్ర కాలనీ అభివృద్ధి కోసం వినియోగించబడినప్పటికీ, ప్రస్తుతం మున్సిపల్ రికార్డుల ప్రకారం గణనీయమైన భూమి ఇంకా మున్సిపాలిటీ యాజమాన్యంలోనే ఉందని అన్నారు.

అయితే, ఇటీవల కొందరు వ్యక్తులు, సంస్థలు మున్సిపల్ యాజమాన్యంలోని ఈ భూమిని అక్రమంగా ఆక్రమించి, ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు లేదా అనుమతులు లేకుండానే కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, వారు పనులను కొనసాగిస్తూ ప్రజలను బెదిరించే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. వెంటనే సర్వే నెం.52 భూమికి తక్షణమే అధికారిక సర్వే నిర్వహించి ఆక్రమణకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోని మున్సిపల్ భూమికి స్పష్టమైన హద్దులు నిర్ణయించి బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ లు ఇర్షాద్, యోగానంద్, సురేష్ నాయక్, ధనశ్రీ నాగలక్ష్మి, జావిద్, ఈ మహేశ్వరి, నాయకులు అనంతరెడ్డి, ఇజాజ్ ఉన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల అతివేగం...! --తాండూర్ లో వరుస ప్రమాదాలు.

**--వేగ నియంత్రణపై అధికారులు చర్యలు శూన్యం.**

**--ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు.**





తాండూరు, జున్12 (విజన్ ఆంధ్ర) ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, జాతీయ రహదారి, పలు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలనే ఉద్దేశంతో ఇసుక రవాణాకు అనుమతులు మంజూరు చేసిన నేపథ్యంలో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు నియంత్రణ లేకుండా అతివేగంగా నడుస్తుండటం ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారిందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా తాండూర్ పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో ఇసుక ట్రాక్టర్ల నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.ఇటీవల తాండూర్ పట్టణంలో జనవాసాలు తిరుగుతున్న ప్రాంతంలో అతివేగంతో ఇసుకతో వెళ్తున్న ఓ ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోయినా, రద్దీ ప్రాంతంలో జరిగిన ఈ సంఘటనతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ట్రాక్టర్ డ్రైవర్ వేగాన్ని నియంత్రించ లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. అంతకు ముందు గత నెలలో కూడా మరో ప్రమాదం చోటుచేసుకుంది. మధ్యాహ్నం సమయంలో వేగంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ టైరు ఊడిపోవడంతో రోడ్డుపై ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ ప్రమాదంలో బాధితుడి రెండు కాళ్లు విరిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటన ఇప్పటికీ ప్రజల మదిలో ఉండగానే మరోసారి ట్రాక్టర్ బోల్తా పడటం ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది. ఇంత ఇష్టానుసారంగా ట్రాక్టర్లు అతివేగంతో నడుపుతున్న అధికారులు మాత్రం నియంత్రణ చర్యలు తీసుకోకపోవడం పై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

## తాడిచెర్లలో వింత రోగంతో
# వీధి కుక్కల హల్‌చల్

**– భయాందోళనలో స్థానిక ప్రజలు..**

**- చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి**

మల్హర్, జూన్ 12 విజన్ ఆంధ్ర : :మండల కేంద్రమైన తాడిచెర్లలో వీధి కుక్కలు వింత రోగానికి గురై గ్రామంలో గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తీవ్రమైన ఎండల తీవ్రత కారణంగా ఈ కుక్కలు తీవ్రమైన 'గజ్జి' (చర్మ వ్యాధి) బారిన పడ్డాయి. శరీరంపై వెంట్రుకలు ఊడిపోయి, గాయాలతో కనిపిస్తున్న ఈ కుక్కలు వింతగా అరుస్తూ నివాస గృహాల్లోకి దూసుకొస్తున్నాయి. దీంతో చిన్నపిల్లలు, వృద్ధులు ఇళ్ల నుండి బయటకు రావాలంటేనే తీవ్ర భయాందోళనకు లోనవుతున్నారు. ఎప్పుడు ఏ కుక్క దాడి చేస్తుందోనని స్థానికులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఈ వింత రోగం ఇతర జంతువులకు, మనుషులకు వ్యాపిస్తుందేమోనని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఈ వ్యాధిగ్రస్త కుక్కలకు చికిత్స అందించాలని లేదా వాటిని నియంత్రించేందుకు తగిన చర్యలు చేపట్టాలని తాడిచెర్ల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తాడిచెర్లలో ముమ్మరంగా సాగుతున్న లైవ్ ఫొటోల నమోదు

**- కేంద్రాల వద్దకు రాలేకపోతున్న వృద్ధులు, అనారోగ్య బాధితులు**

**- స్పందించి గడువు పొడిగించాలని వేడుకోలు**

మల్హర్, జూన్ 12 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్లలో ఫింఛన్ దారుల ఫేసియల్ రికగ్నిషన్ (లైవ్ అథెంటికేషన్) ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. ఈ ప్రక్రియ కోసం స్థానిక తాడిచెర్ల పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు ఫింఛన్ దారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి లబ్ధిదారుల వద్దకు వెళ్లి ప్రతి ఒక్కరి ఫేసియల్ లైవ్ అథెంటికేషన్ ఫొటోలను తన మొబైల్ ద్వారా నమోదు చేస్తున్నారు.

**ఆదివారం సెలవు.. సోమవారమే లాస్ట్!**

ఈ ఫేసియల్ రికగ్నిషన్ ప్రక్రియ పూర్తి కావడానికి సోమవారం వరకే చివరి రోజు అని అధికారులు ప్రకటించారు. అయితే, మధ్యలో ఆదివారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో గడువు చాలా తక్కువగా ఉందని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. చివరి రోజైన సోమవారం లోగా అందరి లైవ్ అథెంటికేషన్ పూర్తి చేయడం కష్టసాధ్యమని, కాబట్టి ఈ చివరి గడువును మరికొన్ని రోజులు పొడిగించాలని పలువురు ఫింఛన్ దారులు ఉన్నతాధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఇంటింటికీ వెళ్లి పూర్తి చేయాలి..**

వృద్ధాప్యం, అనారోగ్య సమస్యల కారణంగా చాలా మంది వృద్ధులు,



నడవలేని స్థితిలో ఉన్నవారు నేరుగా పంచాయతీ కార్యాలయానికి వచ్చి అథెంటికేషన్ చేయించుకోలేకపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గడువును పొడిగించడమే కాకుండా, సిబ్బంది ప్రతి ఫింఛన్ దారుని ఇంటికే వెళ్లి ఫేసియల్ రికగ్నిషన్ లైవ్ అథెంటికేషన్ ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రాజారెడ్డిని పలకరించిన డిప్యూటీ సీఎం పవన్

తిరుపతి, మే 12 : ఎన్డీఏ రెండేళ్ల పాలన విజయవంతంగా ముగిసిన సందర్భంగా తిరుపతిలో జరిగిన విజయోత్సవ సభకు విచ్చేసిన పవన్ కళ్యాణ్ రేణిగుంట విమానాశ్రయంలో జనసేన పార్టీ తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డిని ఆప్యాయంగా పలకరించారు. శుక్రవారం డామినేడు సమీపంలో జరిగిన ఎన్డీఏ విజయోత్సవ సభకు హాజరయ్యేందుకు వచ్చిన పవన్ కళ్యాణ్ ను రాజారెడ్డి రేణిగుంట విమానాశ్రయంలో కలిసి జనసేన పార్టీ బలోపేతం, జనసేన పార్టీ జిల్లా కమిటీ మార్పులు చేర్పులు, ఇంకా పలు అంశాలపై రాజారెడ్డి పవన్ కళ్యాణ్ కు వివరించారు. మంగళగిరిలో త్వరలో జరగబోయే జనసైనికుల రాష్ట్రస్థాయి సమావేశంలో గుర్తు చేయమని పవన్ కళ్యాణ్ రాజారెడ్డికి సూచించినట్లు సమాచారం.

# సంక్షేమ శాఖల్లో అవినీతి నిరూపిస్తే దేనికైనా సిద్ధం

**– మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 12 : బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా నేను ,మైనార్టీ అజారుద్దీన్ ,ఎస్సీ, ఎస్టీ మంత్రి గా అడ్లూరి ఉన్నారని,ఒక మైనార్టీ ,ఒక ఎస్సీ ,ఒక బీసీ మంత్రులుగా ఉన్న శాఖల్లో అవినీతి జరిగిందని చులకనగా మాట్లాడుతున్నారన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో అవినీతిలో మునిగిపోయారన్నారు.

మైనార్టీ , బీసీ,ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖల్లో మేము పారదర్శకంగా మంత్రులుగా సంబంధం లేకుండా ప్రిన్సిపాల్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్ లకు మాత్రమే నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఇచ్చామని, పారదర్శకత నాణ్యత క్వాలిటీ మాత్రమే ప్రాధాన్యత ముఖ్యమని మేము భావిస్తున్నామన్నారు. హరీష్ రావు అవగాహన లేకుండా మాట్లాడి ఆయన స్థాయి తగ్గించుకుంటున్నారని,గత ప్రభుత్వంలో చేసిన విధంగా అవినీతి



జరుగుతుందనే భావనలో ఉన్నారన్నారు. అజారుద్దీన్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,మా పక్షాన చెప్తున్న మీరు సంక్షేమ శాఖల్లో అవినీతి చూపిస్తే దేనికైనా సిద్ధంమన్నారు. పేదల విద్యా నాణ్యమైన ఆహారం ఉండాలని ఆలోచన మాకు ఉంటుందని,గత 10 సంవత్సరాలుగా అవినీతి జరిగిందన్నారు. మా శాఖల్లో తప్పు జరిగినట్టు చూపిన ఎలాంటి విచారణకైనా ,ప్రూవ్ చేసిన మేము దేనికైనా సిద్ధంగా ఉన్నామన్నారు.

# బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓటు హక్కు తొలగించాలని ఆలోచనలో ఉంది

**- మీ బూత్ లలో ఏ ఒక్క ఓటు పోకుండా చూసుకునే బాధ్యత మన బిఎల్ఏదే**

**- దేశ తొలి ప్రధాని నెహ్రూతో మోడీని పోల్చడం సరికాదు**

**- మీనాక్షి నటరాజన్ నామినేషన్ తనకు తెలియకుండానే నామినేషన్ తిరస్కరించారు**

**- హుస్నాబాదులో టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై అవగాహన శిక్షణ**

**- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఏఐసిసి ఇంచార్జ్ సెక్రెటరీ సచిన్ సావంత్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 12 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ శుభం గార్డెన్స్ లో హుస్నాబాద్ నియోజకవర్గ. స్థాయి టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఎస్ఐఆర్ పై బిఎల్ఎ లకు అవగాహన శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ఏఐసీసీ ఇంచార్జి సెక్రటరీ సచిన్ సావంత్,మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ ఇన్సూరెన్స్ విభాగం చైర్మన్ పవన్ మల్లాది, డిసిసి అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 2002 లో ఓటర్ల సవరణ కార్యక్రమం జరిగినపుడు అర్హత ఉండి ఏ ఒక్క ఓటు మిస్ కావద్దని ఎన్నికల కమిషన్ అప్పటి ప్రభుత్వాలు భావించాయని,ఇప్పుడు ఓటరు సవరణ ఉదేశ్యం బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓటు హక్కు తొలగించాలని ఆలోచనతో ఉ ందని,దాని ద్వారా రాజాకి లబ్ధి పొందాలని భావిస్తుందన్నారు.

ఏ ఒక్క అర్హత ఉన్న ఓటు తొలగించకుండా మీ బూత్ లలో ఒక్క ఓటు పోకుండా మనం జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు మూలస్తంభం ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం అత్యంత కీలకమన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు,చిరునామా మార్పులు, ఇతర సవరణలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఓటరు నమోదు, సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించాలని,ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు జాబితా ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమైనదన్నారు. ఏఐసిసి ఇంచార్జి సెక్రటరీ సావంత్ మాట్లాడుతూ దేశ తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషించారని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నెహ్రూతో పోల్చడం సరికాదన్నారు. దేశ ప్రజలు న్యాయం సంక్షేమం అభివృద్ధి అందించే నాయకులు గుర్తుంచుకుంటారని భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం ఓటు హక్కు వంటి విలువను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలను మొత్తం కులం లేదా ఇతర అంశాల ఆధారంగా విభజించి రాజకీయాలను చేస్తుందని ఆరోపించారు. ఎన్నికలలో పారదర్శకత న్యాయం మరియు రాజ్యాంగబద్ధమైన విధానాలు పాటించాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 2 లక్షల 55 వేళల్లో 2 లక్షల 25 ఓట్లు వెరిఫై చేశారని,ఇంకా 19 వేల ఓట్లు మ్యాపింగ్ చేయాల్సి ఉందన్నారు. మనం సరైన ఆధారాలు చూపెట్టకపోతే 61 వేలు ఓట్లు తొలుగుతాయని,వాటిని బిఎల్ ఓతో కలిసి 307 మంది బూత్ ప్రతినిధులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అక్కన్నపేటలో 7592 ఓట్లు,భీమదేవరపల్లి లో 11 వేల ఓట్లు,చిగురు మామిడి లో 8772 ఓట్లు,ఎల్కతుర్తి 9110 ఓట్లు,హుస్నాబాద్ లో 4318 ఓట్లు,కోహెడ లో 7813 ఓట్లు,సైదాపుర్ లో 7814 ఓట్లు మ్యాపింగ్ తరువాత ప్రమాదంలో ఉన్నాయన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎశ్రీఖ లకు ట్రైనింగ్ పెట్టుకున్నాయన్నారు. ఈ సమావేశంలో మూడు జిల్లాల డిసిసి అధ్యక్షులు ఏఎంసీ చైర్మన్లు వైస్ చైర్మన్లు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ మహిళా మృతి



లక్షెట్టిపేట జూన్ 12,(విజన్ ఆంధ్ర ) మండలంలోని దొడేపల్లి గ్రామానికి చెందిన అడప ఉమా ( 51 ) అనే మహిళ కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందిందని ఎస్ఐ గోపతి సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... మృతురాలు గత నాలుగు సంవత్సరాల నుండి నడుము నొప్పి కడుపునొప్పితో అవస్థ పడుతోంది. కుటుంబ సభ్యులు ఆస్పత్రుల్లో చూపించి మందులు వాడిన నయం కావడం లేదు. ఈనెల 10వ తేదీన నొప్పి అధికం కావడంతో భరించలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో పంటకు కొట్టే పురుగుల మందు తాగి వాంతులు చేసుకోగా కుటుంబ సభ్యులు గమనించి 108 లో లక్షట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు కరీంనగర్ తరలించగా అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. మృతురాలి భర్త అడప శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ కుమార్ దీపక్**



బెల్లంపల్లి జూన్ 12 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని రామ్‌నగర్ ప్రాంతంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించారు. సమగ్ర శిక్షా నిధుల కింద రూ. 13. 50 లక్షల వ్యయంతో ఈ అదనపు తరగతి గదులు నిర్మించబడినట్లు ఆయన తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మనోజ్, ఎమ్మెల్యే గడ్డం వినోద్, మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి, మున్సిపల్ కమిషనర్ రమేష్, నాయకులు విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు విద్యుత్ అంతరాయం

తేదీ:13/06/2026 రోజున రెండవ శనివారం రోజున 33/11కేవీ సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృశ్య భూపాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలలో ఉదయం 7:30 గంటల నుండి 9:00గంటల వరకు మరియు జంగేడు సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9:30 గంటల నుండి 11:00గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరు.

# ఉపాధి పని కార్పొరేట్లు కు కట్ట పెట్టాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం

బూర్గంపాడు మండల ప్రతినిధి జూన్ 12 (విజన్ ఆంధ్ర ) : బూర్గంపాడు మండలం ఉప్పు సాక గ్రామ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి కార్మికుల్ని సందర్శించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి పని వ్యవసాయ కార్మికులకి దక్కకుండా చేయాలనే కుట్ర తో భాగంగా వవరిస్తున్న బిజెపి ప్రభుత్వం రెండు ఫోటోలు పేరుతో కండ్లు ముఖం ఫేసు సెల్ ఫోన్లో యాప్ లో నీటిగా కంటి సూపు నీటుగా రాకపోతే మాస్టర్ కట్టు మొఖం ముడతలు ముడతలుగా ఉన్నదని మాస్టర్ లేదనీ చెబుతున్న విధానాన్ని రద్దు చేయాలని ,ప్రజలు పని ప్రదేశంలో పనికొచ్చి కంటి సూపు సరిగా లేదని ఇంటికి పంపిస్తున్న పరిస్థితి

అంతేకాదు ఉపాధి పనికి దేశవ్యాప్తంగా 2 లక్షల 50 వేల కోట్లు బడ్జెట్లో పెట్టవలసిన అవసరం ఉందని

కానీ 96 వేల కోట్లు తోనే ప్రభుత్వం ప్రకటించిందని ఉపాధి పనిని కార్మికులకు లేకుండా చేస్తున్నారని అన్నారు కనీస వేతనం 600 రోజుకి ఇవ్వాలని పని ప్రదేశంలో టెంట్లు మంచినీళ్లు మెడికల్ కిట్టు అట్లనే ఆటో చార్జీలు అన్ని కలుపుకొని కనీసం 600 రూపాయలు



కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై అధికారులపై ఉంది కేవలం 200 నుండి 250 మట్టికే మాస్టర్ పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎర్రటి ఎండలో కాలుతున్న మంచినీరు తాగుతూ పనిచేసిన కార్మికులకి సరైన వేతనం ఈయకపోగా 350 రూపాయలు ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఇవ్వట్లేదని అన్నారు ఈ కార్యక్రమంలో కుర్స తిరపతయ్య, బోల్లి శ్రీను, రవి ,కుమారి, తదితరులు పాల్గొన్నారు

# నూతన గ్రామపంచాయతీ భవనాలు ప్రారంభం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

**- సాలెవాడ (బి) ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బోజ్జు**

**- విద్య, వైద్యం, గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం వెడ్మ బొజ్జు పటేల్**

ఉట్నూర్, జూన్ 12, (విజన్ ఆంధ్ర) : ఉట్నూర్ మండలం సాలెవాడ (బి) ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి, బీపీ షుగర్ టెస్ట్ చేయించుకున్నారు. నిత్యం అందుబాటులో ఉంటూ అనారోగ్యానికి గురైన గ్రామస్తులకు అండగా నిలవాలన్నారు. ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తుంది అన్నారు. సాలెవాడ(బి): నూతన గ్రామ పంచాయతీ భవనాని ప్రారంభించ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ఎమ్మెల్యే భోజ్జు ను సర్పంచ్ లు గ్రామస్తులు శాలువాలతో సన్మానించి భవనం మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. పరిష్కారానికి కృషి చేస్తాం అన్నారు. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి వెంటనే శాంక్షన్ ఇవ్వాలని పీఆర్ ఏఈ ని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులది, ప్రజా ప్రతినిధులది అన్నారు. సంక్షేమ పథకాలు



గుర్తించి ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది అన్నారు.

బాబాపూర్: ఉట్నూర్ మండలం బాబాపూర్ గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించి గ్రామ పంచాయతీ భవనం మంజూరు చేసినందుకు ధన్యవాదములు తెలిపారు. అనంతరం గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని వారి సమస్యలు తెలుసుకున్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి లేకుండా చూడాలని, అలాగే వర్ష కాలంలో గాలి, వాన, పిడుగు పట్ల రైతులు పంట పొలాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# తెలంగాణా ఉద్యమకారుల సంఘం సత్తుపల్లి నియోజకవర్గం ఇన్చార్జిగా వలసాల మణి కిషన్

కల్లూరు,జూన్ 12(విజన్ అంధ్ర ) తెలంగాణ ఉద్యమకారుల సంఘం సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా వలసాల మణి కిషన్ ను నియమిస్తూ ఉద్యమకారుల సంఘం ఫౌండర్ పిడమర్తి రవి నియామక పత్రాన్ని అందించారు. పట్టణంలోని వలసాల మణి కిషన్ నివాస గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం ఫౌండర్ పెడమర్తి రవి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో యువకులు కృషి మరువలేనిదని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉ ద్యమకారులు చదువుకునే రోజులలో వారు చేసిన త్యాగాలు మరువలేనివని అందుకు నిదర్శనంగా సత్తుపల్లి నియోజకవర్గం ఇన్చార్జిగా వలసాల మణి కిషన్ ని నియమించటం జరిగిందని అన్నారు.

అనంతరం మణి కిషన్ మాట్లాడుతూ , ఇంతటి బాధ్యతని నాకు అప్పగించి, నమ్మకంతో విధుల నిర్వహణకు నాపై పూర్తి బాధ్యతలను



ఉంచి మునుముందు చేయు కార్యక్రమాలపై ప్రత్యేక చొరవ చూపిస్తాను,నన్ను నియమించిన తెలంగాణ ఉద్యమకారుల ఫౌండర్ పిడమర్తి రవికి కృతజ్ఞతలు తెలియ జేశారు. అలాగే ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా అభినందనలు తెలిపారు.

# కల్లూరు నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన గుర్రం సాయి కృష్ణారెడ్డి

కల్లూరు, జూన్12(విజన్ అంధ్ర ) నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన గుర్రం సాయి కృష్ణారెడ్డిని పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్. అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరావు, కౌన్సిలర్ ల ఆధ్వర్యం లో కమిషనర్ ని శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పుల్లారావు, ఉబ్బన రాంబాబు, ఇస్మాయిల్,యాసా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బి ఆర్.ఎస్ సమన్వయ కమిటీ సమావేశం

బెల్లంపల్లి, జూన్ 12 విజన్ ఆంధ్ర : బి.ఆర్.ఎస్ పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ సమన్వయ కమిటీ ముఖ్య సమావేశం శనివారం ఉదయం 9 గంటలకు పార్టీ కార్యాలయం పట్టణం లోని ఏఏం సి క్వార్టర్ నం.3 లో నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అధ్యక్షతన సమావేశంలో నిర్వచేస్తుండగా ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ హాజరుకానున్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా టి బి జి కే ఎస్ నాయకులు రాజారెడ్డి హాజరుకానున్నారు.

నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పిలుపునిచ్చారు.

## హమాలీగా మారిన కొత్తపల్లి సర్పంచ్



లింగాల గణపురం జూన్ 12 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు అండగా ఉండడానికి సహృదయాన్ని చాటుకున్నారు. హామీలాల కొరతతో ఇబ్బందులు పడుతున్న క్రమంలో గ్రామ సర్పంచ్ విష్ణు హమాలీలతో పాటుగా బస్తాలు మోసి వారికి సహకారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధైర్య పడవద్దు ప్రతి గింజ వరకు ప్రభుత్వము కొనుగోలు చేస్తుంది ప్రభుత్వం అంటే రైతు ప్రభుత్వం అని పేర్కొన్నారు

# విజయం సాధించే దిశగా విద్యార్జన సాగాలి

### - ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కేసారపు నరేష్

కాటారం, జూన్ 12 (విజన్ ఆంధ్ర) : విజయం సాధించే దిశగా విద్యార్థులు విద్యార్జనను కొనసాగించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ అన్నారు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ ఆదేశాల మేరకు ఊరూరు సందర్శన పేరిట కొనసాగుతున్న గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో నరేష్ సుడిగాలి పర్యటన చేశారు. దామరకుంట, గూడూరు, ఒడిపిలవంచ, శంకరపల్లి, దేవరపల్లి గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ శ్రేణులతో మాట్లాడారు విద్యార్థిని విద్యార్థులు యువత ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించాలని, ప్రతి రంగంలో ముందంజలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎమ్మార్పీఎస్ రిజర్వేషన్లు కోట ప్రకారంగా లబ్ధి పొంది విజయాలు సాధించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు మంథని సమ్మయ్య, జిల్లాల శంకర్, ఇస్నపు మహేందర్, కనుకుంట్ల శ్రీహరి, కాశీపేట మహేంద్ర, పోట్ల ఎల్లయ్య, ఆత్కూరి శంకర్, మడిపల్లి నరేష్, మంథని సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ మహిళ సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

### -ఎమ్మెల్యే గడ్డం వినోద్

బెల్లంపల్లి జూన్ 12 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 34వ వార్డుల స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక స్వావలంబనకు కీలకంగా మారాయని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడం ద్వారా కుటుంబాలు, సమాజం మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం మరియు అభివృద్ధికి నిరంతరం కట్టుబడి వివిధ పథకాల ద్వారా మద్దతు అందిస్తోందని తెలిపారు

మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి మాట్లాడుతూ , స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు చిన్నతరహా వ్యాపారాలు, ఆదాయ వనరుల



అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి, కౌన్సిలర్లు టీఎంసీ, సీఈవో, మెప్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఎమ్మార్ కోల్ బ్లాక్‌లో అంతర్జాతీయ భద్రతా ప్రమాణాలు

### - హైదరాబాద్ నిపుణుల బృందం ప్రశంసలు

మల్హర్, జూన్ 12 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఓసిపి బ్లాక్ 01 పనులు నిర్వహిస్తున్న ఏఎంఆర్ ఓసిపి గనిలో శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన నిపుణుల బృందం నిర్వహించిన సమగ్ర సురక్షిత మరియు ఆరోగ్య నిర్వహణ విధానాల పరిశీలన విజయవంతంగా పూర్తయింది. మాజీ చీఫ్ జనరల్ మేనేజర్ (మైనింగ్) కె. జె. అమరనాథ్ నాయకత్వంలోని ఈ బృందం ప్రాజెక్టులోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి మూల్యాంకనం చేసింది. ఈ పరిశీలన బృందంలో మాజీ డిప్యూటీ డైరెక్టర్స్ జనరల్ వి. లక్ష్మీనారాయణ, కె. ఎస్. యాదవ్, సింగరేణి మాజీ జనరల్ మేనేజర్ పి. కుమార్ ఉన్నారు. గనిలో చట్టబద్ధమైన నిబంధనల అమలు, పాటిస్తున్న భద్రతా పద్ధతులను బృందం ప్రత్యేకంగా అభినందించింది. కార్మికులలో ఉన్న సురక్షిత అవగాహన, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే సన్నద్ధత మరియు సురక్షితమైన పని వాతావరణం పట్ల నిపుణులు పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాడిచర్ల గని తరపున ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ఎ. ప్రభాకర్ రెడ్డి, కె.ఎస్.ఎస్. మూర్తి, మైన్ మేనేజర్




జె. శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ కె. సురేష్ బాబు, ప్రాజెక్టు ఇంజనీర్ కె. కిషన్, సర్వేయర్ ఎం. సర్వోత్తమ, హెచ్‌ఆర్ డీజీఎం జి. రమేష్ బాబు, జిఎం (ఇఅండ్ఎం) విశ్వ ప్రసాద్, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ ఎస్. రామ్‌కుమార్ పాల్గొని భద్రతా విధానాలను వివరించారు. నిపుణుల బృందం అందించిన సూచనలకు తాడిచర్ల గని యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. గని కార్మికుల రక్షణ, ఆరోగ్యం మరియు సుస్థిర గనుల నిర్వహణలో అత్యుత్తమ ప్రమాణాలను సాధించడానికి ఏఎమ్మార్ సంస్థ కట్టుబడి ఉందని యాజమాన్యం పేర్కొంది.

# విజన్ ఆంధ్ర కథనానికి స్పందన

- మహానగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం
- విజన్ ఆంధ్రలో కథనం ప్రచురితమైన వెంటనే అధికారుల కదలిక
- ప్రత్యేక సిబ్బందితో డ్రైనేజీ లైన్లు శుభ్రపరిచిన అధికారులు
- కాలనీ అధ్యక్షుడి పర్యవేక్షణలో వేగంగా పనులు పూర్తి
- సమస్య పరిష్కారంపై స్థానికుల హర్షం.. వాటర్ వర్క్స్ అధికారులు, విజన్ ఆంధ్ర దినపత్రికకు కృతజ్ఞతలు



జీడిమెట్ల, జూన్ 12 (విజన్ ఆంధ్ర): విజన్ ఆంధ్ర దినపత్రికలో ఇటీవల ప్రచురితమైన "డ్రైనేజీ ఓవర్‌ఫ్లోతో మహానగర్ కాలనీ అతలాకుతలం" కథనానికి అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. శుక్రవారం సంబంధిత శాఖ అధికారులు సమస్యాత్మక ప్రాంతాన్ని సందర్శించి, ప్రత్యేక సిబ్బందిని రంగంలోకి దించి డ్రైనేజీ సమస్యను పూర్తిగా పరిష్కరించారు. కాలనీలోని ప్రధాన రహదారులపై మురుగునీరు నిల్వ ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం విజన్ ఆంధ్ర కథనం ద్వారా వెలుగులోకి రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అనంతరం ప్రత్యేక యంత్రాల సహాయంతో డ్రైనేజీ లైన్లను శుభ్రపరిచి, అడ్డంకులను తొలగించారు. దీంతో మురుగునీటి ప్రవాహం సాధారణ స్థితికి చేరుకుంది.

డ్రైనేజీ మరమ్మతు పనులను స్థానిక కాలనీ అధ్యక్షుడు దగ్గరుండి పర్యవేక్షించారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు అధికారులతో సమన్వయం చేస్తూ కాలనీ వాసుల తరపున అవసరమైన సూచనలు చేశారు. ఫలితంగా చాలా కాలంగా ప్రజలను వేధిస్తున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు మాట్లాడుతూ, ప్రజా సమస్యను వెలుగులోకి తీసుకొచ్చిన విజన్ ఆంధ్ర దినపత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కథనం ప్రచురితమైన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిన అధికారులకు కాలనీ వాసుల తరపున అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఇదే చొరవ, స్పందన కనబరచాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర ఎంత కీలకమో మరోసారి నిరూపితమైందని స్థానికులు పేర్కొన్నారు.

## కిష్టాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమం

జన్నారం, జూన్ 12 (విజన్ ఆంధ్ర) : కిష్టాపూర్ గ్రా మంలో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కలసి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం రోజున జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామం లోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపా ధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు కలసి గ్రామం లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి బడిమానేసిన పిల్లలను, బడికి వెళ్ళని పిల్లలను గుర్తిస్తూ పిల్లలకు పిల్లల తల్లి తండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో వుం డే వసతులను వివరిస్తూ పిల్లలు చదువుకుంటే జీవితం ఎలా వుం టుందో చదువుకోకుంటే ఎలా వుంటుందో అవగాహన కల్పించారు. ప్రైవేట్ పా ఠశాలలు వద్దు ప్రభుత్వ పాటశాలలే ముద్దు అం టూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మీ పిల్లలను చేర్పిం చాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ ఉపసర్పంచ్ కోల దైవపాల, వార్డు సభ్యులు తిరుపతి ,ముంజంపల్లి సాయి, కా ర్యదర్శి నయీం, కారోబారి సత్యం, పాఠశాల ప్రదా నోపాద్యాయులు సుదాకర్ నాయక్, ఉపాధ్యాయు లు లక్ష్మణ్, నాగ లక్ష్మి, గీత, వనిత, స్వరూప, వెన్నె ల విద్యార్థుల తల్లిదండ్రులు అర్జున్, నాగరాజు ,భాస్కర్ తదితరు లు పాల్గొన్నారు.

## విజయంలో రారాజు బ్లూమూన్ విద్య సంస్థలు






అనంతపురం జూన్ 12 ( విజన్ ఆంధ్ర ): పరీక్ష ఏదైనా తిరుగులేని విజయంతో దూసుకుపోతుంది కదిరిలోని బ్లూమూన్ విద్యాసంస్థలు. 2025-26 ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సరంలో బ్లూమూన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా బ్లూమూన్ విద్య సంస్థల అధినేత శివశంకర్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అనుభం కలిగిన అధ్యాపకులచేత విద్యను బోదిస్తున్నామని అదేవిదంగా బాల బాలికలకు వేరువేరుగా ఆహ్లాదకరమైన వాతావరణం లో అన్ని వసతులు కలిగిన హాస్టల్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. విద్య సంస్థ స్థాపించిన నాటినుండి నేటి వరకు టౌన్ టాఫర్ గా నిలుస్తున్న ఏకైక విద్య కళాశాల బ్లూమూనేనని చైర్మన్ సంతోషం వ్యక్తం చేసారు. అదేవిదంగా మార్కులైన గ్రేడ్ లైన తమ కళాశాలదే మొదటి స్థానమని శివశంకర్ స్పష్టం చేసారు.

## కూకట్ పల్లి నూతన తహసీల్దారికి శుభాకాంక్షలు తెలిపిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జూన్ 12 : కూకట్ పల్లి నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అశోక్ కుమార్ నీ వెంకటేశ్వర నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఇతర నాయకులతో కలిసి శాలువతో సత్కరించి పూల బొకే అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలోని పలు సమస్యలు శ్రీధర్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి తో పాటు కాలనీలోని సీనియర్ నాయకులు ఈరెడ్డి దేవేందర్ రెడ్డి,ఎడ్ల సంపత్ రెడ్డి, వెంకట్ రెడ్డి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.


## కిష్టాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమం



జన్నారం, జూన్ 12 (విజన్ ఆంధ్ర) : కిష్టాపూర్ గ్రా మంలో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కలసి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం రోజున జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామం లోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపా ధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు కలసి గ్రామం లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి బడిమానేసిన పిల్లలను, బడికి వెళ్ళని పిల్లలను గుర్తిస్తూ పిల్లలకు పిల్లల తల్లి తండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో వుం డే వసతులను వివరిస్తూ పిల్లలు చదువుకుంటే జీవితం ఎలా వుం టుందో చదువుకోకుంటే ఎలా వుంటుందో అవగాహన కల్పించారు. ప్రైవేట్ పా ఠశాలలు వద్దు ప్రభుత్వ పాటశాలలే ముద్దు అం టూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మీ పిల్లలను చేర్పిం చాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ ఉపసర్పంచ్ కోల దైవపాల, వార్డు సభ్యులు తిరుపతి ,ముంజంపల్లి సాయి, కా ర్యదర్శి నయీం, కారోబారి సత్యం, పాఠశాల ప్రదా నోపాద్యాయులు సుదాకర్ నాయక్, ఉపాధ్యాయు లు లక్ష్మణ్, నాగ లక్ష్మి, గీత, వనిత, స్వరూప, వెన్నె ల విద్యార్థుల తల్లిదండ్రులు అర్జున్, నాగరాజు ,భాస్కర్ తదితరు లు పాల్గొన్నారు.


## ప్రభుత్వ పాఠశాలలకు వెంటనే యూనిఫాంలు పంపిణీ చేయాలి

- జగద్గిరిగుట్ట జెడ్పీ ఉన్నత పాఠశాల పరిశీలనలో సీపీఐ నేతల డిమాండ్
- పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులకు దుస్తులు అందించాలని విజ్ఞప్తి
- జీవశాస్త్ర ఉపాధ్యాయుల కొరతతో బోధనకు ఆటంకం
- పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు అవసరం
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన



జగద్గిరిగుట్ట, జూన్ 12 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభానికి కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉన్నప్పటికీ, విద్యార్థులకు ప్రభుత్వం అందించాల్సిన యూనిఫాంలు ఇప్పటికీ పంపిణీ కాకపోవడం ఆందోళనకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని తెలుసుకునేందుకు సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జగద్గిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పార్టీ నాయకుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలను పరిశీలించిన అనంతరం ఉమా మహేష్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే అవసరమైన బోధన సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడు లేకపోవడం వల్ల విద్యార్థుల విద్యాభ్యాసంపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాలలో పారిశుద్ధ్య సమస్యలు ఉన్నట్లు తమ పరిశీలనలో గుర్తించామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత దృష్ట్యా పారిశుద్ధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులకు యూనిఫాంలను తక్షణమే పంపిణీ చేయడంతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి ఎం. సహదేవరెడ్డి, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు బాబు, సీపీఐ నాయకులు కృష్ణ, శ్రీనివాస్ చారి, యువజన నాయకులు కార్తీక్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## తాండాల ప్రజల ఆరోగ్య సమస్యలపై శంభీపూర్ కృష్ణ ఆందోళన

- అనారోగ్య బాధితులను పరామర్శించిన బీఆర్ఎస్ నేత
- అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా
- వాయు కాలుష్యం, కలుషిత నీటితో ప్రజలు ఇబ్బందులు
- మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



దుండిగల్, జూన్ 12 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ సర్కిల్ పరిధిలో గాగిల్లాపూర్ తాండా, దుండిగల్ తాండాలకు చెందిన అనారోగ్య బాధితులను బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ శుక్రవారం పరామర్శించారు. మాజీ కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్‌తో కలిసి బాధితుల నివాసాలకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. గాగిల్లాపూర్ తాండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జగన్ నాయక్ ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా, దుండిగల్ తాండాకు చెందిన కాట్రోత్ లక్ష్మణ్ నాయక్ కిడ్నీ, ఊపిరితిత్తుల వ్యాధులతో చికిత్స పొందుతున్నారని తెలుసుకుని వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడిన శంభీపూర్ కృష్ణ, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించే విషయంలో తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న లక్ష్మీబాయి, ఫకీరా రాజు నివాసాలకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాండా ప్రజలు తమ సమస్యలను శంభీపూర్ కృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా వాయు కాలుష్యం, కలుషిత తాగునీటి కారణంగా ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తాండా ప్రాంతాల్లో స్వచ్ఛమైన మంచినీటి సౌకర్యం కల్పించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు అమర్‌సింగ్ నాయక్, వెంకటేష్ నాయక్, ప్రవీణ్ నాయక్, హనుమంతు, నర్సింగ్ నాయక్, కుమార్ నాయక్, రాజు నాయక్, వాసు నాయక్, పటేల్ రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య పరీక్షల ధ్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

**- సర్పంచ్ వాసాల నరేష్**



జన్నారం, జూన్ 12 (విజన్ ఆంధ్ర) : వైద్య పరీక్షల ధ్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సర్పంచ్ వాసాల నరేష్ అన్నారు. జిల్లా టీబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు జన్నా రం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ఉమాశ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున టిబి ముక్త్ భారత్ అభియాబ్ కార్యక్రమంలో భాగంగా మండ లంలోని కిష్టాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం లో టీబి వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించా రు. 101 మందికి ఎక్రేస్ లు ,తేమడ తదితర పరీ క్షలు నిర్వహించి తగు మందులు, సూచనలు చే శారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వాసాల నరే ష్ మాట్లాడుతూ ముందస్తు వైద్య పరీక్షల ధ్వారా వ్యాధి బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవ చ్చని ఒకవేళ వ్యాధి బారిన పడినప్పటికి వైద్యుల సూచనలు, సలహాలు పాటిస్తే తొందరలోనే కోలుకు నే అవకాశం ఉ ంటుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంఎల్ హెచ్పి పల్లవి, హెల్త్ సూపర్వైజర్ లక్ష్మి , టీబి సూపర్వైజర్ సురేష్, ఆరోగ్య కార్యకర్త లు కొల్లూరి కమలాకర్, టేకుమట్ల పోచయ్య ,ఎండి రషీద్ ఖాన్, సౌభాగ్య, ఆశా కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకై పోరాడుదాం

**- టీజేఏ సభ్యత్వ నమోదు కార్యక్రమం.**

**- జిల్లా అధ్యక్షులు.పంతం.సురేందర్.**

**- జర్నలిస్ట్ ల సమస్యల పోరాటంలో ముందుంటాం**

**- మహంకాళి.వెంకటేశ్వర్లు.**

తొర్రూరు జూన్ 12:-(విజన్ ఆంధ్ర) మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు డివిజన్ కేంద్రంలో శుక్రవారం స్థానిక విశ్రాంతి భవనంలో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ ( టీజేఏ) సభ్యత నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొని సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు, డబల్ బెడ్ రూమ్ లు, ఇండ్ల స్థలాలు, తెలంగాణ ప్రభుత్వం తక్షణమే



అంద చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల సంక్షేమ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అలాగే జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పంతం విజయేందర్, తండ రవి, మహంకాళి.వెంకటేశ్వర్లు,మనోహరస్వామి, పున్నం సారయ్య, వేర్పుల. మహేందర్, మహమ్మద్ బషీర్,పొడకంటి శేఖర్, మద్దెల సురేష్, మంగళపెల్లి నాగరాజు, గాదె కృష్ణ, వెలిశాల శ్యామ్, ధర్మారపు యాకయ్య. తదితరులు పాల్గొన్నారు.

## డెవలప్మెంట్ కమిటీల జోక్యంతో కౌన్సిలర్లు నిర్లక్ష్యానికి గురవుతున్నారు

**- మధిర మున్సిపాలిటీలో ఎన్నికైన ప్రజాప్రతినిధుల ఉనికిపై చర్చ**

**- 19వ వార్డు కౌన్సిలర్ యన్నంశెట్టి వెంకట అప్పారావు**

మధిర,జూన్12:(విజన్ఆంధ్ర)మధిర మున్సిపాలిటీలో ఇటీవల జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో డెవలప్మెంట్ కమిటీ సభ్యుల జోక్యం రోజురోజుకు పెరుగుతుండటంతో ఎన్నికైన కౌన్సిలర్లు నిర్లక్ష్యానికి గురవుతున్నారని 19వ వార్డు కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు..ప్రజల ఓట్లతో ఎన్నికైన కౌన్సిలర్లు ఉండగా ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో డెవలప్మెంట్ కమిటీ సభ్యులే ప్రధానంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజా ధనంతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులకు తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి అంశంలో డెవలప్మెంట్ కమిటీల జోక్యం పెరగడం వల్ల కౌన్సిలర్ల అధికారాలు, గౌరవానికి భంగం కలుగుతోందని, ఈ పరిస్థితిపై పలువురు కౌన్సిలర్లు అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. మున్సిపాలిటీలో ఎన్నికైన ప్రజాప్రతినిధులను పక్కన పెట్టి డెవలప్మెంట్ కమిటీ సభ్యులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం సరైన విధానం కాదన్నారు.నేను ప్రతిపక్షానికి చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్ అయినప్పటికీ, ఇది రాజకీయ పార్టీకి సంబంధించిన అంశం కాదు. ప్రజల చేత ఎన్నికైన ప్రతి కౌన్సిలర్ గౌరవం, హక్కులు, అధికారాలకు సంబంధించిన అంశం. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ అనే తేడా లేకుండా ఎన్నికైన ప్రజాప్రతినిధులందరికీ సమాన గౌరవం, ప్రాధాన్యత ఉండాలి అని స్పష్టం చేశారు.డెవలప్మెంట్ కమిటీలు సలహాలు ఇవ్వవచ్చు, అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించవచ్చు. కానీ ఎన్నికైన కౌన్సిలర్ల స్థానాన్ని భర్తీ చేసే విధంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులను పక్కనపెట్టి కార్యక్రమాలు నిర్వహించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.అలాగే డెవలప్మెంట్ కమిటీల పాత్ర, వారి జోక్యం, అభివృద్ధి పనుల నిర్వహణకు సంబంధించిన అంశాలను త్వరలో జరిగే మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో అందరి కౌన్సిలర్ల సమక్షంలో మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ చైర్పర్సన్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.ఇంకా కొన్ని అభివృద్ధి పనులకు సంబంధించిన కాంట్రాక్టుల విషయంలో కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, వాటిపై పూర్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకుంటామని మీడియాకు వెల్లడించారు.ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులకు తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పించి ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని, ఎన్నికైన కౌన్సిలర్ల అభిప్రాయాలకు విలువ ఇవ్వాలని ఆయన కోరారు.



## నేడు వెయ్యి కేజీల తేనెతో అభిషేకం

అనంతపురం టౌన్ జూన్ 12 ( విజన్ ఆంధ్ర ): శనివారం హోసింగ్ బోర్డు లో ఉన్న భక్తాంజనేయ స్వామి దేవాలయంలో వెయ్యి కుటుంబాలు వెయ్యి కేజీల తేనెతో స్వామివారికి అరుదైన అభిషేకం జరుగుతుందని నిర్వాహకులు పరచూరు రమేష్ బాబు ఆలూరు రామిరెడ్డి రాజశేఖర్ లు తెలిపారు. శనివారం ఉదయం మహాగణపతి గోపూజా తో మొదలై జలాభిషేకజం అలంకరణ మంగళ హారతులు జరుగుతాయని భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి విజయవంతం చేయాలనీ నిర్వాహకులు తెలిపారు.

## రైతులకు 50 శాతం రాయితీపై జీలుగ విత్తనాలు

బెల్లంపల్లి, జూన్ 12 విజన్ ఆంధ్ర : కాసిపేట మండల పరిధిలోని రైతులకు 50 శాతం రాయితీపై జీలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని పీఏసీఎస్ ధర్మారావుపేట చైర్మన్ తాటిపాముల శంకర్ గౌడ్ ప్రారంభించారు. రైతులకు సబ్సిడీ ధరలో నాణ్యమైన విత్తనాలు అందించి సాగును ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. జీలుగ విత్తనాల ఒక్క బ్యాగు (30 కిలోలు) ధర రూ. 2,452.50గా నిర్ణయించినట్లు అధికారులు వెల్లడించారు. విత్తనాలు పొందదలచిన రైతులు ఆధార్ కార్డు, పట్టా పాస్బుక్ జిరాక్స్లతో సంబంధిత రైతు వేదికలకు వెళ్లి పర్మిట్ తీసుకోవాలని సూచించారు. అనంతరం ధర్మారావుపేట (ముత్యంపల్లి)లోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో విత్తనాలు పొందవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చల్లా ప్రభాకర్, భద్రయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



## ‘పులిగోరు’ ఆధ్వర్యంలో సభకు తరలి వెళ్లిన పార్టీ కార్యకర్తలు

తిరుపతి, జూన్ 12 : ఎన్డీఏ రెండేళ్ల పాలన సభకు తిరుపతి కోఆపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్, 3 వ క్లస్టర్ ఇంచార్జి పులిగోరు మురళీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో 500 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు బైకులలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. శుక్రవారం బైరాగి పట్టెడలోని నగరపాలక స్కూల్ వద్ద నుండి ర్యాలీని పులిగోరు మురళీ కృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరిచారన్నారు రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు పరిశ్రమలు సంక్షేమ పథకాలు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. దామినేడు వద్ద జరిగిన రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బిజెపి అధ్యక్షులు మాధవ్ లతోపాటు మంత్రులు ఎమ్మెల్యేలు విచ్చేసారన్నారు. ఈ బైకు ర్యాలీలో టిడిపి తిరుపతి పార్లమెంట్



ఆర్గనైజింగ్ సెక్రటరీ రామదాసు ముని రామయ్య, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు టిడిపి నేతలు హేమంత్ యాదవ్ గంజి సుధాకర్ రెడ్డి, భరణి యాదవ్, దొడ్డారెడ్డి రామకృష్ణారెడ్డి, శరత్ చౌదరి, టివిఎస్టియుసి నగర అధ్యక్షులు జనార్ధన్, నాగప్రతాప్ మునిరాజా, పవన్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాస్త్రినగరలో ఏవి సోలార్ సిస్టమ్‌ను ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్...



నిర్మల్, జూన్ 12 (విజన్ ఆంధ్ర) : నూతనంగా ఏర్పాటు చేసిన ఏవి సోలార్ సిస్టమ్ ను నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ మాట్లాడుతూ పునరుత్పాదక ఇంధన వినియోగం పెరగడం పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎస్పీ రాజు, గోపు గోపి, పెండం శ్రీనివాస్, లక్కాకుల హరీష్, సంస్థ ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న కారు - ఆటో డ్రైవర్ మృతి

కొత్తకోట జూన్ 12 (విజన్ ఆంధ్ర) : కొత్తకోట: ముందు వెళ్తున్న ఆటోను అటు వేగంగా వచ్చి కారు వెనక నుండి ఢీకొనడంతో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన వనపర్తి జిల్లా కొత్తకోట మండలం సమీపంలో ఎన్హెచ్ 44 పై శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఎస్సై శివానందం గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం అమడబాకు ల గ్రామానికి చెందిన రామస్వామి (52) తన సొంత ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రోజువారి పనిలో భాగంగా ఓ రైతు పొలంలో ట్రాన్స్ఫార్మర్ ఆటోలో తీసుకెళ్లి దించి అనంతరం సమీపంలోని ఓ దాబాలో భోజనం చేసి ఇంటికి తిరిగి వెళుతుండగా ఈ క్రమంలో హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళు తున్న ఓ కారు అతివేగంగా జాగ్రత్తగా వచ్చి ఆటోను బలంగా ఢీకొట్టింది దీంతో ఆటో పల్టీలు కొడుతూ రోడ్డు కిందికి బోల్తా పడింది. ప్రమాదానికి గమనించిన స్థానికులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టినప్పటికీ తీవ్ర గాయాలు కావడంతో అప్పటికే రామస్వామి మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని వనపర్తి మార్చురికి తరలించారు. మృతుడి కుమారుడు నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా రామస్వామి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు ప్రమాదవశాత్తు మరణాలు సంభవించిన తరచుగా పోలీసులకు సేవలందించేది రామస్వామి ఆటోని కావడం కావడం పట్ల ఎప్పుడు ఇతరులకు సహాయం చేసే రామస్వామి ప్రమాదంలో మృతి చెందడంతో పోలీసులు సైతం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామస్వామి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# యన్నన్‌గండ్లలో కామునిపల్లి ఉచిత వైద్య శిబిరం సక్సెస్

- యశోద, మాక్సివిజన్ ఆసుప ల సహకారంతో వైద్య శిబిరం
- ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 వరకు బారులు తీరిన ప్రజలు
- గ్రామీణులకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యమన్న చంద్రశేఖర్ రెడ్డి
- బీపీ, షుగర్, కంటి పరీక్షలు, ఉచితంగా మందుల పంపిణీ

జడ్చర్ల / నవాబ్ పేట / జూన్ 12,(విజన్ ఆంధ్ర):
కామునిపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో యన్నన్‌గండ్ల గ్రామ పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. యశోద హాస్పిటల్స్, మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన ఈ శిబిరానికి గ్రామస్తులు, చుట్టుపక్కల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బారులు తీరి వైద్య సేవలు వినియోగించుకున్నారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కామునిపల్లి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో ఈ శిబిరం నిర్వహించామని తెలిపారు. మీ ఆరోగ్యం మా ప్రాధాన్యం, మీ ఆరోగ్యమే మా బాధ్యత అనే నినాదంతో ముందుకు సాగుతామని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. శిబిరంలో వైద్య సిబ్బంది రోగులకు ఓపికగా పరీక్షలు నిర్వహించి,



అవసరమైన సలహాలు, మందులు అందించారు. మాక్సివిజన్ ద్వారా కంటి సమస్యలు ఉన్నవారికి ప్రత్యేక పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంజిత్ గౌడ్, జనం పల్లి దృశ్యాంత్ రెడ్డి, లక్ష్మయ్య,రామచంద్రయ్య,దర్శన్ గౌడ్, రవీందర్ గౌడ్, ఎం. రాజు, బాలయ్య, భరత్, అనూష, పి. రమేష్, హమీద్,కొనింటి రఘు, సురేష్ రెడ్డి, జమీరుద్దీన్ నవాబుపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

- తుర్కలపల్లి గ్రామంలో విషాద ఘటన
- బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి జూన్ 12 (విజన్ ఆంధ్ర) : కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన కొంగళ్ళ జంగమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శిస్తూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం అందించారు.
జంగమ్మ మృతి విషయం తుర్కలపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల వెంకటేష్ వెంటనే స్పందించి, బాధిత కుటుంబానికి తన వంతు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ధైర్యంగా ఉండాలని సూచించారు.
గ్రామీణ ప్రాంతాల్లో ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం



ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని, అవసరమైన సందర్భాల్లో సహాయ సహకారాలు కొనసాగుతాయని నాయకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ సర్పంచ్ ఐలా శేఖర్ గౌడ్, ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం సభ్యులు దారమోని గణేష్, వీరపాకుల నాగరాజు, తిరుపతి, చిటికెల నరసింహ, జనసేన రాజు, సురేష్, దేవేందర్, వెంకటయ్య, నిరంజన్, తిరుపాలు, పరుశురాం, శ్రీమాన్, మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ కమిషనర్

బద్వేలు, జూన్ 12 (విజన్ ఆంధ్ర) బద్వేలు మున్సిపాలిటీ కమిషనర్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎం. కృష్ణ శుక్రవారం ఉదయం ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బద్వేలు మున్సిపాలిటీ లో పలు అభివృద్ధి పనుల అంశాలు, ప్రజా సమస్యలు మరియు మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సూర్యనారాయణ రెడ్డితో చర్చించారు. అనంతరం నూతన బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ఎం. కృష్ణ కు డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజా సేవలో విజయవంతంగా ముందుకు సాగాలని బద్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన ఆకాంక్షించారు.

# కోర్పుల్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*- 19 మంది లబ్ధిదారులకు రూ.7.45 లక్షల ఆర్థిక సహాయం*

*- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ ఆధ్వర్యంలో*

చౌటకూర్, జూన్ 12 (విజన్ ఆంధ్ర ):- చౌటకూర్ మండల పరిధిలోని కోర్పుల్ గ్రామంలో శుక్రవారం ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) కింద మొత్తం రూ.7,45,000 విలువైన చెక్కులను 19 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన అనంతరం నాయకులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ



పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్యం, ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నిధులు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు పార్టీ కార్యకర్తలు ముందుకు వచ్చి అవసరమైన సహాయం అందిస్తున్నారని చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
చెక్కులు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిన ఆర్థిక సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వర్ గౌడ్, సంజీవ్, లింగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అశోక్, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దుకాణం వెనుక తలుపులు తొలగించి చోరీ

## దొంగలను పట్టుకున్న పోలీసులు

మల్దకల్,12 జూన్ (విజన్ ఆంధ్ర); జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ గ్రామ బస్టాండ్ సమీపంలోని ప్రధాన రహదారిపై ఉన్న "సిరి ట్రేడర్స్" ఎలక్ట్రికల్ దుకాణంలో జూన్ 8వ తేదీ రాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు దుకాణం వెనుక తలుపుల స్క్రూలను తొలగించి లోపలికి ప్రవేశించారు. క్యాష్ కౌంటర్ నుండి రూ. 53,000 నగదును దొంగిలించారు. బాధితుడు లబ్బరి దినకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్దకల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 95/2026 కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వాహన తనిఖీల్లో దొరికిన అంతర్రాష్ట్ర దొంగల

ఈ నేరానికి పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూలుకు చెందిన ఆటో డ్రైవర్ వీ. వంశీ ఏ మాల వంశీ (31), మరియు కార్ డ్రైవర్ మాల వెంకటేష్ (33) లను పోలీసులు అరెస్ట్ చేశారు. 12.06.2026 ఉదయం తాటికుంట స్టేజ్ సమీపంలో మల్దకల్ సబ్-ఇన్‌స్పెక్టర్ కె. శ్రీహరి మరియు సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, పోలీసులను చూసి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించిన నిందితులను పట్టుకుని విచారించడంతో ఈ చోరీ వివరాలు వెలుగులోకి వచ్చాయి.

జల్సాలు, అప్పుల కోసమే నేరం

పోలీసుల విచారణలో నిందితులు ఇద్దరూ తమ జల్సాల కోసం, అప్పులు తీర్చడం కోసం ఈ నేరానికి పాల్పడినట్లు అంగీకరించారు. నిందితుడైన వంశీపై గతంలో కూడా పలు పోలీస్ స్టేషన్లలో దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

సొమ్ము, ఆటో రికవరీ

కోర్టులో హాజరునిందితుల వద్ద నుండి చోరీకి గురైన సొమ్ములో మిగిలిన మొత్తం రూ. 40,200 నగదును పోలీసులు రికవరీ చేశారు. అలాగే నేరానికి ఉపయోగించిన హరూన్ బజాజ్ ఆటోను (నెం. ఏపీ-39-టీఎ-0761), తలుపులు తెరవడానికి వాడిన రెండు స్పానర్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల నేరసమ్మతి వాంగ్మూలాన్ని రికార్డు చేసి, రికవరీ పంచనామా అనంతరం వారిని గద్వాల్ కోర్టులో హాజరు పరిచినట్లు మల్దకల్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి

## -జిల్లా కలెక్టర్ కు విన్నవించిన టీయూడబ్ల్యూజే(ఐజేయూ)

వనపర్తి జిల్లా పరిధిలోని అన్ని ప్రయివేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఒకరికి ఉచిత విద్య, మరొకరికి కనీసం 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారికి తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయు ) వనపర్తి జిల్లా, అధ్యక్షులు డి. మాధవరావు, జిల్లా కార్యదర్శి బి. రాజు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.

జర్నలిస్టులు సమాజానికి నిరంతరం సేవలందిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. జర్నలిజం నమ్ముకొని ఎటువంటి జీతభత్యాలు లేకుండా ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్న జర్నలిస్ట్ ల కుటుంబాలు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో విద్యా ఖర్చులు భారంగా మారుతున్నాయని వివరించారు.

2026-27 విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని వనపర్తి జిల్లాలోని అన్ని ప్రయివేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లల్లో ఒకరికి ఉచిత విద్య, మరొకరికి కనీసం 50 శాతం ఫీజు రాయితీ అమలు చేసేలా జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) ద్వారా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ కార్యాలయ ఏవో భాను ప్రకాష్, జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్ శ్రీనివాసులు ను కలిసి వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని సంఘం ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి నర్సింహా రాజు,

జిల్లా ఉపాధ్యక్షులు కమల్ రెహమాన్ యూనియన్ నాయకులు రాజేందర్ ,ధనుష్, నరేష్ గౌడ్, మహేష్ ,కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, గోపాలకృష్ణ, రాజకుమార్ నగేష్, మనోహర్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ను ఢీకొన్న కంటైనర్ బాలుడు మృతి

కొత్తకోట జూన్ 12 (విజన్ ఆంధ్ర): కొత్తకోట: మండల పరిధిలోని పాలెం గ్రామానికి వెళుతూ రోడ్డు దాటే క్రమంలో బైకును కంటైనర్ ఢీకొనడంతో బాలుడు మృతిచెందగా మరో వ్యక్తికి గాయాలైన ఘటన వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పాలెం 44 పై శుక్రవారం చోటుచేసుకుంది. కొత్తకోట ఎస్సై శివానందం గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం పాలెం గ్రామానికి చెందిన పెద్ది లక్ష్మీ చంద్రయ్యకు ఇద్దరు కూతుళ్లు కుమారుడు పెద్ది శివకుమార్ (13) ఉన్నారు శివకుమార్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ లో ఏడో తరగతి చదువుతున్నాడు. నోట్ బుక్స్ కొనుగోలు చేసేందుకు కొత్తకోటకు వెళుతున్నానని ఇంట్లో చెప్పి వచ్చిన శివకుమార్ తిరిగు ప్రయాణంలో గ్రామానికి చెందిన వంశీ గౌడ్ బైక్ పై లిఫ్ట్ తీసుకొని వెళుతున్నాడు. ఈ క్రమంలో పాలెం బైపాస్ వద్ద క్రాస్ రోడ్డు దాటుతున్న సమయంలో హైదరాబాద్ నుంచి కర్నూలు వైపు వెళ్తున్న కంటైనర్ వాహనం ఢీకొట్టింది ప్రమాదంలో శివకుమార్ కంటైనర్ కింద పడటంతో తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందాడు బైక్ నడుపుతున్న వంశి గౌడ్ కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు మృతుడి తల్లి పెద్దిలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివానందం గౌడ్ తెలిపారు.

# ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల విద్యార్థికి అరుదైన అవకాశం ఎన్.ఐ.టి. దుర్గాపూర్ లో ప్రవేశం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో గల స్థానిక బోథ్ గిరిజన డిగ్రీ కళాశాల విద్యార్థి గెడం సాయికుమార్ దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలలో ఒకటైన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ దుర్గాపూర్ లో ఎంఎస్సీ కెమిస్ట్రీ యందు ప్రవేశం పొందటం కళాశాలకు గర్వ కారణంగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శివకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు .జాం పరీక్షలో సాధించిన ప్రతిభా ఆధారం గా గెడం సాయి కుమార్ కు ఈ సీటు కేటాయించబడింది. ఈ సందర్భంగా అధ్యాపక బృందం మరియు బోధనేతర సిబ్బంది గెడం సాయి కుమార్ కు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు.

# కూటమి రెండేళ్ల వెన్నుపోటు పాలనకు పాలనకు వ్యతిరేకంగా బద్వేలులో వైసీపీ భారీ నిరసన ర్యాలీ

?బద్వేలు, జూన్ 12 (విజన్ ఆంధ్ర)వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపుమేరకు బద్వేలు నియోజకవర్గంలో కూటమి పాలన వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం శనివారం బద్వేలు లొ ఘనంగా జరిగింది. ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి,బద్వేలు శాసనసభ్యులు (ఎమ్మెల్యే) డాక్టర్ సుధ, మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు భారీ నిరసన ర్యాలీని సిద్ధవటం లో ఎన్జీవో కాలనీ వద్ద నుండి 4, కూడళ్ల గుండా ఆర్డీవో కార్యాలయం వరకు సాగిన ఈ ర్యాలీలో వైసిపి కార్యకర్తలు, నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు.

?ఈ సందర్భంగా నియోజకవర్గ ముఖ్య నేతలు ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డిలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు.వారి మాటల్లో

?"భారతదేశంలోనే గాక ప్రపంచంలోనే అబద్ధాలు చెప్పే ముఖ్యమంత్రి ఎవరన్నా ఉన్నారంటే అది చంద్రబాబే అని ఎన్నికల ముందు ప్రజలకు అమలు చేయలేని హామీలు ఇచ్చి, నమ్మించి ఘోరంగా మోసగించారు. అధికారం చేపట్టి రెండేళ్లు గడుస్తున్నా ఏ ఒక్క హామీనైనా సక్రమంగా అమలు చేశారా?" అని ప్రశ్నించారు,

?మహిళలకు మోసం: ఆడబిడ్డ నిధి పథకాన్ని సక్రమంగా అమలు చేస్తే బడ్జెట్ చాలదని కూటమి మంత్రులే స్వయంగా చెబుతున్నారని మండిపడ్డారు. ప్రతి మహిళకు ఈ రెండేళ్ల కాలంలో ప్రభుత్వం రూ. 36,000 బాకీ పడిందని, హామీలు నెరవేర్చకుండా రెండేళ్లు పూర్తయిందని సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు.

?నిరుద్యోగులు, రైతుల వంచన: నిరుద్యోగ భృతి ఇస్తామని యువతను మోసం చేశారని, మహిళలు, నిరుద్యోగులు, రైతులు ఇలా ప్రతి ఒక్కరినీ ఈ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని ఆరోపించారు.

?కక్షసాధింపు రాజకీయాలు: ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తే ప్రజాస్వామ్యబద్ధంగా సమాధానం చెప్పాల్సింది పోయి, వైసిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

?ఎన్టీఆర్ ఆశయాలను తుంగలో తొక్కారు:

?మహానుభావుడు ఎన్టీ రామారావు గారు పేద ప్రజల కోసం పార్టీ స్థాపించి ప్రతి ఇంటికి 'రోటీ, కపుడా, మఖాన్' మరియు జనతా వస్త్రాలు అందించారని గుర్తు చేశారు. కానీ నేడు చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ మూల ఆశయాలను పూర్తిగా తుంగలో తొక్కారని విమర్శించారు. కేవలం వెన్నుపోటు రాజకీయాలతో గద్దెనెక్కి విగ్రహాలు పెట్టుకుంటున్నారు తప్ప, పేదలకు పథకాలు అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. రాబోవు స్థానిక ఎన్నికలలో కూడా ప్రజలందరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు,

?ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గం బూత్ కన్వీనర్ల ఇంచార్జ్ రమణారెడ్డి బంగారు సీనయ్య సుందర రామిరెడ్డి గుర్రంపాటి రమణారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి, సాయికృష్ణ గానుగపెంట రమేష్ బాబు, జడ్పిటిసి పోలిరెడ్డి, పెద్ద పోలిరెడ్డి, తుమ్మిశెట్టి శ్రీనివాసులు, అనిల్ కుమార్ రాజు, ఉమా, బిజ్జం రమణయ్య సుబ్బరాజా, చెన్న కృష్ణారెడ్డి ఈగ యద్దారెడ్డి,పుత్త శ్రీరాములు బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ చైర్మన్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, వివిధ విభాగాల నాయకులు మరియు భారీ సంఖ్యలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే, రాబోయే రోజుల్లో ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.



# విద్యుత్ షాక్ తో యువరైతు మృతి

ముధోల్:12జూన్: విజన్ ఆంధ్ర : విద్యుత్ షాక్ తో సాయినాథ్ (40) అనే యువ రైతు మృతి చెందిన సంఘటన నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపిన వివరాల ప్రకారం
మండల కేంద్రంలోని కోలి గల్లి కి చెందిన ముదుగుల సాయినాథ్ శుక్రవారం రూమొల్ల భూమేష్(ఎలక్ట్రానిక్ వర్కర్) తో సాయి మాధవ్ నగర్ కాలనీలో పనుల నిమిత్తం వెళ్లారు. దీంతో ముదుగుల సాయినాథ్ కు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురయ్యాడు.వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ లో ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన మాజీ చైర్ పర్సన్ పుష్పలత

జడ్చర్ల జూన్ 12,(విజన్ ఆంధ్ర): జడ్చర్ల మున్సిపాలిటీ 14వ వార్డు సంజీవయ్య కాలనీలో శుక్రవారం ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ కార్యక్రమం జరిగింది. లబ్ధిదారు నర్సమ్మ ఇంటికి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత నర్సిములు ముగ్గు వేయించి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్ష్మమ్మ, పద్మ, వార్డ్ ఆఫీసర్ శివప్రసాద్, ఎర్ర ఆనంద్, మల్లికార్జున్ పాల్గొన్నారు. కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై లబ్ధిదారుకు శు భాకాంక్షలు తెలిపారు. మాజీ చైర్ పర్సన్ పుష్పలత మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

# పీఎం పోషణ్ (మిడ్ డే మీల్స్) నిర్వహణపై కాంప్లెక్స్ స్థాయి సమావేశం

మల్దకల్,12 జూన్ (విజన్ ఆంధ్ర) మల్దకల్ మండలంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మల్దకల్ లో పీఎం పోషణ్ (మిడ్ డే మీల్స్) కార్యక్రమం సమర్థవంతమైన అమలు, నాణ్యత ప్రమాణాల పరిరక్షణ, విద్యార్థులకు పోషకాహార భోజనం అందించే అంశాలపై స్కూల్ కాంప్లెక్స్ స్థాయి సమావేశం నిర్వహించబడింది.
ఈ సమావేశంలో కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వంట కార్మికులు పాల్గొన్నారు. పీఎం పోషణ్ పథకం అమలులో పాటించాల్సిన మార్గదర్శకాలు, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, మెనూ ప్రకారం భోజనం తయారీ, ఆహార నిల్వ విధానాలు, విద్యార్థుల ఆరోగ్య భద్రత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.సమావేశంలో మాట్లాడిన మండల విద్యాధికారి జి సురేష్ గారు, విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలు కలిగిన భోజనం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే పాఠశాలల్లో వంటశాలలు, భోజనశాలల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా



పాటించాలని సూచించారు.పలు సందేహాలకు సమాధానాలు ఇవ్వడంతో పాటు అవసరమైన సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ లోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, వంట కార్మికులు పాల్గొని పీఎం పోషణ్ పథకం విజయవంతంగా అమలుకు తమ సహకారాన్ని అందిస్తామని తెలిపారు.:

# మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**గ్రీన్ ఛానల్ కార్మికులకు 1వ తేదీన వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి.**

**పెండింగ్ వేతనాలు చెల్లించాలి కనీస వేతనం 26 రూపాయలు అమలు చేయాలి**

**----- సిఐటియు డిమాండ్:**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 12,( విజన్ ఆంధ్ర) తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆర్డిఓ జగదీశ్వర్ రావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్మికులు కోరేటివి గొంతెమ్మ కోరికలు కావు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల ఖాతాల్లో 1వ తేదీ లోగ డబ్బులు జమ చేయాలని, 2వ పిఆర్సి లో గ్రామపంచాయతీ కార్మికులను గుర్తించాలని. డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఒకటవ తేదీ గ్రామపంచాయతీ కార్మికుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని పలుమార్లు సభల్లో మాట్లాడారు కానీ గ్రామపంచాయతీ కార్మికులకు ఇప్పటివరకు వారి ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు రాష్ట్ర ప్రభుత్వం అనేకసార్లు కార్మికులకు మాట ఇచ్చి మాట తప్పుతుంది కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో కార్మికులకు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది కానీ ఇప్పటివరకు కార్మికులకు అమలు చేయలేదు కానీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేసే దాంట్లో ప్రభుత్వం విఫలమైంది అని డిమాండ్ చేశారు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు కార్మికులపై వేధింపులు చేస్తున్నారు ఇది సరికాదని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆలోచించి కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు ఈ సమస్యలను పరిష్కారం చేయని యెడల రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు పెద్ద సంఖ్యలో సమ్మె కు కొనుక్కుంటారని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.ఇంద్రాజ్ జిల్లా ఉపాధ్యక్షులు సోనేరావు, వెంకట్రావు అఖినపెల్లి లస్మన్న, అంజయ్య,రామక్క జిల్లా సహాయ కార్యదర్శి ఆత్రం సుందర్ దశరథ్,హనుమన్లు, విలాస్,దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ మయంగా మారిన కొల్లాపూర్ పోలింగ్ బూత్ సభ్యత్వ సభ

**- కెసిఆర్ చేసిన అభివృద్ధికే ప్రజలు ఆకర్షితులై, మళ్లీ బిఆర్ఎస్ పార్టీ వైపే అడుగులు**

**- తెలంగాణ రాబోయేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వామే**

కొల్లాపూర్ జూన్ 12 : (విజన్ ఆంధ్ర) : కొల్లాపూర్ మహబూబ్ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, ఎస్ ఐ ఆర్ పై సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి ,మాజీ స్పోర్ట్స్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి ఇంచార్జ్ మెట్టు శ్రీనువాస్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,కొల్లాపూర్ నియోజక వర్గంలో అక్రమ ఇసుక రవాణా జోరుగా జరుగుతుందని, అడ్డుకున్న తమ కార్యకర్తలపై కేసులు నమోదు చేస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు.
బిఆర్ఎస్ కార్యకర్తలను అనవసరంగా పోలీస్ స్టేషన్లో తీసుకెళ్లి కొడుతున్న దాఖలాలు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఈరోజు నా తమ్ముళ్ళపైన అక్రమ కేసులని సోషల్ మీడియాలో పోస్టులు పెడితే బెదిరించడం చేస్తున్నారో ప్రతిదీ గుర్తుపెట్టుకుంటాం అని,వడ్డీతో సహా తిరిగిచెల్లించే బాధ్యత నాది అని ఆయన అన్నారు. అలాగేకాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నిస్తే అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని,మీరు హామీలు అమలు చేస్తే మేము ఎందుకు ప్రశ్నిస్తాం అని ఆయన తెలిపారు.
మీరు పార్టీలు మారండి పార్టీలు మారకపోతే మీపై కేసులు పెడతాం



అని భయాందోళనకు గురిచేసిన ఎలాంటి అధైర్య పడకుండా గులాబీ జెండాను హర్షన్న ను అంటిపెట్టుకొని ఉన్న ప్రతి కార్యకర్తను నా గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యత నాది అని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తన కార్యకర్తలకు భరోసానిచ్చారు.మర్రి జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ ,కొల్లాపూర్ బిఆర్ఎస్ కార్యకర్తల ధైర్యానికి నేను సెల్యూట్ చేస్తున్నాను అని ఆయన అన్నారు.
అక్రమ కేసులు బనాయించి పోలీసు బండి పొద్దుగాల మీ ఇంటి ముందు వచ్చిన నా జెండా బి ఆర్ ఎస్ మా నాయకుడు కేసీఆర్ అని నిలబడ్డ మీ ధైర్యానికి మీరు ఎన్ని కేసులు పెట్టుకుంటే పెట్టుకోండి వచ్చేది మా ప్రభుత్వం కెసిఆర్ సర్కారే అన్న మీ ధైర్యానికి నా సెల్యూట్ మర్రి జనార్దన్ రెడ్డి తెలిపారు. కొందరు నాయకులు
సీజన్ పక్షులు లాగా ఎక్కడ వాతావరణం చల్లగా ఉంటే అక్కడ వాలిపోతారు .ఈరోజు నా తమ్ముడు హర్ష నీకు ఒక మాట చెప్తా మనం ఓడిపోయిన పర్లేదు ఈరోజు మన కష్టాలలో మన వెంట ఉన్న మన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకో అని ఆయన పేర్కొన్నారు.
మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ,కొల్లాపూర్ కు పట్టిన శని మంత్రి కృష్ణారావు అని
వనపర్తి జిల్లా ప్రజలు మాకు ఒక్కసారే అవకాశం ఇస్తే వనపర్తి జిల్లాను రూపురేఖలు మార్చి చూపించాం కానీ కొల్లాపూర్ ప్రజలు మీకు ఎన్నిసార్లు అవకాశం ఇచ్చిన కొల్లాపూర్ అభివృద్ధి పై మీకు చిత్తశుద్ధి లేదు అని,
మాట్లాడితే గత పాలకులు అని మాట్లాడే కృష్ణారావు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో మీరే కదా అధికారంలో ఉన్నది,గతంలో వారు కేసీఆర్ గురించి వారు చేసిన అభివృద్ధి గురించి మాట్లాడిన వీడియో చూపిస్తూ ప్రజలను ఎలా మభ్యపెట్టి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో గత పాలకులు అని మాట్లాడే నాయకులు గతంలో కూడా వారే కదా అధికారంలో ఉన్నది సభాముఖంగా గుర్తు చేశారు.
ఓటుకు నోటు కేసులో అడ్డాగా గొరికిన దొంగలే.. ఈ రోజు సీఎం గా ఉన్నారు అని సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులకు భయపడే పరిస్థితి లేదు అని,
క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలు పని చేయాలి ,2002 తర్వాత ఇప్పుడు ఓటర్ లిస్ట్ సవరణ జరుగుతుంది దీనిని జాగ్రత్తగా చూడాలి అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చూసుకోవాలి .
ఈ సమావేశంలో మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు ,కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో

# న్యాయ విజ్ఞాన సదస్సు

## - సెక్రెటరీ ఏ.శ్రీదేవి

నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) జూన్ 12 శుక్రవారం : రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో తేదీ 12-06-2026 జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ సెక్రెటరీ ఏ.శ్రీదేవి నాగర్ కర్నూల్ పట్టణంలోని లోని జ్ఞానేశ్వర వాత్సల్య మందిరం చిల్డ్రన్ హోమ్ (బాలికలు) లో నిర్వహించిన ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులతో మాట్లాడుతూ వారి యోగ క్షేమాలను తెలుసుకోవడం జరిగింది. ఆదేవిదంగా 14 సంవత్సరాల లోపు పిల్లలు అందరూ తప్పనిసరిగా పాఠశాలకు వెళ్ళి చదువుకోవాలి అన్నారు. చైల్డ్ లేబర్ అనేది చట్ట రీత్యా నేరం అన్నారు. ఎవరైనా చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కు సమాచారం ఇచ్చి వారిని కాపాడాలి అన్నారు. వారికి మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని అడిగారు. వారిచే పాటలు పాడించి వారిని ఉత్సాహపరచడం జరిగింది. జీవితంలో విద్యార్థి దశ అనేది కీలక దశ కాబట్టి అందరూ చక్కగా చదువుకొని జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలి అని అన్నారు. వారికి ఏమైనా సహాయం కావాలంటే మా సంస్థ తరఫున సహాయ సహకారాలు అందిస్తాం అని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు బిస్కట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## రైతులకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం :ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

తెలకపల్లి, జూన్ 12 (విజన్ ఆంధ్ర)రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వివిధ పథకాల అమలుతో పెద్ద పీట చేస్తుందని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు తెలకపల్లిలో శుక్రవారం రైతులకు రాయితీ పై స్ప్రింకలర్లు పైపులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు రైతుల మొక్కజొన్న దిగుబడులు పూర్తిస్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేసిందని ఇప్పుడు వారి ఖాతాలకు ప్రభుత్వం డబ్బులు కూడా జమ చేస్తుందని తెలిపారు ప్రతిపక్షాలు నిత్యం పసలేని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపు కుంటున్నాయని విమర్శించారు మండలంలోని 62 మంది రైతులకు స్ప్రింకలర్లు పైపులు అందజేశారు కార్యక్రమంలో సర్పంచి కొమ్ము చంద్రశేఖర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండ పర్వతాలు, పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పబ్బతి ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్‌గా చింతల మనోహర్ రెడ్డి నియామకం

### - ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వేముల

### - ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్న నూతన చైర్మన్

కల్వకుర్తి జూన్ 12 (విజన్ ఆంధ్ర) ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి వారి దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులను నియమించినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి (ఈవో) సత్యచంద్రారెడ్డి తెలిపారు. భక్తులు కోరిన కోరికలు తీర్చే దైవంగా పేరుగాంచిన ఈ ఆలయానికి నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటైంది. ధర్మకర్తల మండలి చైర్మన్‌గా ఊర్కొండపేట గ్రామానికి చెందిన చింతల మనోహర్ రెడ్డిని నియమించారు. సభ్యులుగా తీర్నని లక్ష్మిదేవి, మ్యాకల శ్రీనివాసులు, బూర్గుపల్లి రవీందర్, వడ్డేమోని చిన్న బాలయ్య, చింతల మధుసూదన్ రెడ్డి, అరెడ్ల జయమ్మ, మొండేళ్ల రాజేష్, గుడిగానిపల్లికి చెందిన చిదిరే ఆంజనేయులు, మాధారంకు చెందిన గొడుపూరి గణేష్, తిమ్మన్నపల్లికి చెందిన గంజి జగదీశ్వర్, ఇప్పపహాడ్‌కు చెందిన మాధారం శ్రీనివాస్ గౌడ్, నర్సంపల్లికి చెందిన వాగులదాస్ రమేష్ గౌడ్, గుండ్లగుంటపల్లికి చెందిన పర్వతం సునీతలను నియమించినట్లు ఈవో వెల్లడించారు.

ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ మండల మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయూబ్ పాషా, మండల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహాయ సహకారాలతో పబ్బతి ఆంజనేయస్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. భక్తులకు అందుబాటులో ఉంటూ ఆలయ అభివృద్ధి, సౌకర్యాల మెరుగుదల కోసం సేవలు అందిస్తామని తెలిపారు. నూతన ధర్మకర్తల మండలి నియామకంతో ఆలయ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కాళ్ల పుండ్ల నివారణకు సరికొత్త వాస్కులర్ చికిత్సలు

### యశోద హాస్పిటల్ డాక్టర్ వాస్కులర్ సర్జన్ వినయ్ కుమార్

నాగర్ కర్నూల్ జిల్లా విజన్ ఆంధ్ర జూన్ 12 శుక్రవారం : సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ వాస్కులర్ సర్జన్ డాక్టర్ వినయ్ కుమార్ కాళ్ల పుండ్లు, వారికోస్ వేయిన్స్ సమస్యలకు అందుబాటులో ఉన్న ఆధునిక వైద్యం గురించి కీలక విషయాలు వెల్లడించారు. ఈ రోజు హిమాలయ హోటల్ లో జరిగిన ప్రతిక సమావేశంలో ప్రముఖ వాస్కులర్ సర్జన్ డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ… సాధారణంగా మధుమేహం (షుగర్) వ్యాధి కారణంగా నరాలు దెబ్బతినడం, అలాగే తొడ మరియు మోకాలు క్రింది భాగంలో రక్తప్రసరణ సరిగ్గా జరగకపోవడం వల్ల కాళ్లకు దీర్ఘకాలిక పుండ్లు ఏర్పడతాయని ఆయన తెలిపారు. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి విషమించి చివరకు కాలు తీసివేయాల్సిన ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు.

అయితే, ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన పెరిఫెరల్ యాంజియోప్లాస్టీ చికిత్స ద్వారా ప్రభావిత ప్రాంతాల్లో రక్త సరఫరాను విజయవంతంగా పునరుద్ధరించవచ్చని ఆయన వివరించారు. కాబట్టి రోగులు ఎలాంటి ఆందోళన చెందకుండా, కాలు తీసేసే పరిస్థితి రాకముందే వాస్కులర్ సర్జన్‌ను సంప్రదించాలని సూచించారు. పెరిఫెరల్ యాంజియోప్లాస్టీ కాళ్ల రక్తనాళాల్లో ఏర్పడిన అడ్డంకులను గుర్తించి, ఈ ప్రత్యేక ప్రక్రియ



ద్వారా రక్త సరఫరాను మళ్లీ పునరుద్ధరిస్తారు. ఆపరేషన్ అవసరం లేకుండానే పెద్ద పెద్ద ఆపరేషన్లతో పనిలేకుండా, కేవలం అధునాతన ప్రత్యేక చికిత్సా పద్ధతుల ద్వారానే దీనికి శాశ్వత పరిష్కారం చూపవచ్చు అని తెలిపారు.

ఈ చికిత్స అందించడం వల్ల రక్తప్రసరణ మెరుగై, కాళ్లపై ఉన్న ప్రతి పుండూ చాలా త్వరగా మానిపోతుంది.

పెద్ద ఆపరేషన్ అవసరం లేకుండానే సరైన చికిత్సా పద్ధతుల ద్వారా ప్రతి పుండూ త్వరగా మానిపోయేలా చేయవచ్చని డాక్టర్ వినయ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో యశోద మార్కెటింగ్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాంటిస్సోరి పాఠశాలలో జరిగే అక్రమాలపై విచారణ చేపట్టాలి

అలంపూర్ జూన్ 12 (విజన్ ఆంధ్ర) అల్లంపూరు మాంటిస్సోరి ప్రైవేటు పాఠశాలలో ఆంధ్ర ఉద్యోగులకు ఇస్తున్న ప్రాధాన్యత తెలంగాణ ఉద్యోగులకు ఇవ్వడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు అన్నారు. శుక్రవారం మాంటిస్సోరి పాఠశాలలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఆర్ అశోక్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ అల్లంపూరు మండల కేంద్రంలో ఉన్న మాంటిస్సోరి ప్రైవేటు పాఠశాలలో అనేక అక్రమాలు జరుగుతున్న విద్యాశాఖ జిల్లా అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. మాంటిస్సోరి పాఠశాల యాజమాన్యం ఆంధ్రకు చెందినవారు కావడంతో పాఠశాలలో పనిచేయడానికి ఉపాధి కోసం వస్తున్న ఆంధ్ర ఉద్యోగులకు ఇస్తున్న ప్రాధాన్యత ఉపాధి అవకాశాలు తెలంగాణ ఉద్యోగులకు కార్మికులకు కల్పించడం లేదని అన్నారు. తెలంగాణలో స్కూల్ ఉన్న ఆంధ్ర ఇన్చార్జిలను పెట్టి స్కూల్లో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులు కార్మికులను వేధిస్తున్నారని అన్నారు. స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని ఉన్న కొద్దిపాటి ఉద్యోగులను కార్మికులను చిన్నచిన్న కారణాలు సాకుగా చూపి విధుల నుండి తొలగిస్తున్నారని అన్నారు.

### ఆంధ్ర ఉద్యోగులకు ఇస్తున్న ప్రాధాన్యత తెలంగాణ వారికి ఇవ్వడం లేదు



స్థానిక విద్యార్థులు చదువుకోవడానికి కూడా సీట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ప్రతి ఏడాది అడ్డగోలుగా ఫీజులు పెంచి దోపిడీ చేస్తున్నారని స్కూల్లో స్టేషనరీ ఏర్పాటు చేసి దందా కొనసాగిస్తున్న విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విద్య హక్కు చట్టం ప్రకారం 25% సీట్లు అట్టడుగు కులాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలన్న ఇవ్వడంలేదని అన్నారు. స్కూల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులతో వెట్టి చాకిరి చేస్తున్నారని సమయంతో సంబంధం లేకుండా రోజుకు 14 గంటలు పని చేస్తున్నారని అన్నారు. కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. పాఠశాల నిర్వహించుకోవడానికి అనుమతి తీసుకొని అనధికారికంగా వసతి గృహం నడపడం వల్ల వసతి గృహంలో గత ఏడాది ప్రమాదవశాత్తు ఇద్దరూ కార్మికులు చనిపోయారని అన్నారు. వసతి గృహంలో అనేక అక్రమాలు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న జిల్లా స్థాయి ఉద్యాధికారులకు లంచాలు ఇస్తూ వసతి గృహంలో జరుగుతున్న విషయాలు బయటకు రాకుండా చూస్తున్నారని అన్నారు. అనుమతి లేకుండా వసతి గృహం నడుపుతున్న పాఠశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల నుండి తొలగించిన ఉద్యోగులను కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆంధ్ర ఇన్చార్జిల పెత్తనంతో నలుగుతున్న తెలంగాణ ఉద్యోగులు, కార్మికులకు ప్రాధాన్యత గౌరవం ఇవ్వాలని లేనియెడల పాఠశాల ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు మాంటిస్సోరి పాఠశాలపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జయన్న, కెవిపిఎస్ టౌన్ కార్యదర్శి అయ్యప్ప, గంగన్న, బాధితులు జి శేఖర్, ఆర్ రత్నశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు బట్ట సంచులను వినియోగించాలి

గద్వాల జూన్ 12 ( విజన్ ఆంధ్ర) పర్యావరణ పరిరక్షణకు ప్రజలు బట్ట సంచులను వినియోగించాలని, సరుకులు తీసుకునేందుకు బజారుకు వెళ్లేటప్పుడు తమ వెంట ఇంటి నుంచి గుడ్డ సంచులను తీసుకెళ్లాలని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ శాస్త్రవేత్త విద్యుల్లత అన్నారు. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాల్లో శుక్రవారం గద్వాల ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్‌లో గుడ్డ సంచులు మరియు పునర్వినియోగ పాత్రల ప్రోత్సాహ కార్యక్రమం నిర్వహించారు. గుడ్డ సంచుల వినియోగం ఆవశ్యకతపై వ్యాపారులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, గుడ్డ సంచులు మరియు పునర్వినియోగ పాత్రల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో భాగంగా తులసి మొక్కలతో కూడిన కాన్వాస్ గుడ్డ సంచులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు, వ్యాపారులు మరియు దుకాణదారుల్లో ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ మరియు స్థిరమైన జీవన విధానాలపై అవగాహన పెంపొందించబడింది. ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ మరియు స్థిరమైన జీవన విధానాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక అధికారి వేణుగోపాల్, మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ ప్రహర్ని, సానిటరీ ఇన్స్పెక్టర్ మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు (13న) రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి ప్రొద్దుటూరు రాక



కడప,జూన్ 12 (విజన్ ఆంధ్ర) ఒక్కరోజు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి శ్రీ కొలుసు పార్థసారధి శనివారం ఉదయం ప్రొద్దుటూరుకు రానున్నారు.

ఈ సందర్భంగా ప్రొద్దుటూరులో స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డితో కలిసి హౌసింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. అలాగే ప్రొద్దుటూరు మండల పరిధిలో హౌసింగ్ లే అవుట్లను పరిశీలించి లబ్దిదారులతో మంత్రి మాట్లాడనున్నారు. అనంతరం ప్రెస్ మీట్ కూడా నిర్వహించనున్నారు.

# వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ఓపెన్ వేలం దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

గద్వాల జూన్ 12 (విజన్ ఆంధ్ర) గద్వాలలోని వెజ్, నాన్ వెజ్ మార్కెట్ దుకాణాల ఓపెన్ వేలం నిమిత్తం దరఖాస్తుల స్వీకరణకు ముందుగా ప్రకటించిన గడువును పొడిగించినట్లు మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను 16-06-2026 లోగా సాయంత్రం 5.00 గంటల వరకు పురపాలక సంఘ కార్యాలయంలో సమర్పించవచ్చున్నారు. ఈనెల 19న ఓపెన్ వేలం యథావిధిగా నిర్వహించబడునని పేర్కొన్నారు.

ఆసక్తి గల దరఖాస్తుదారులు గమనించి సద్వినియోగం చేసుకోవలసిందిగా ఈ సందర్భంగా కమిషనర్ కోరారు.



# మాజీ శాసనసభ్యులు గట్టు భీముడుకి ఘనంగా నివాళులు

**- తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ సరిత తిరుపతయ్య**

గద్వాల జూన్ 12 (విజన్ ఆంధ్ర) : గద్వాల మాజీ శాసనసభ్యులు గట్టు భీముడు వర్ధంతి సందర్బంగా బలిగేర లోని వారి విగ్రహానికి రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య చైర్మన్ సరితా తిరుపతయ్య పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.

ఈ సందర్భంగా సరిత తిరుపతయ్య మాట్లాడుతూ గద్వాల చరిత్రలో అగ్రకులాల పెత్తందారులను ఎదిరించి నిలబడి ఎమ్మెల్యేగా గెలిచిన ఒకే ఒక్క నాయకుడు గట్టుభీముడు అలాగే ఆయన చేసిన అభివృద్ధి పనులు మరువలేనివి అన్నారు. అలాంటి బిసి నేత మన మధ్యలో లేనందుకు చింతిస్తున్నామని, కానీ ఆయన అడుగుజాడల్లో ప్రజలు నడవాలని కోరారు.



ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు వాల్మీకి బోయ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్మెన్ గట్టు తిమప్ప, డీసీసీ జనరల్ సెక్రటరీ లక్ష్మణ్, మధుసూదన్ బాబు, మాబాషా, గౌస్, డీర్ శ్రీధర్, శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, సద్దాలోనిపల్లి గోపాల్, బజారి ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

# మన చట్టాలు-మన హక్కులు

## అధికారుల నిర్లక్ష్యంపై పోరు

## చర్ల ఎదురుగుట్టలలో యువతతో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుల కీలక సమావేశం

## జూన్ 21న తుడుం దెబ్బ భారీ సదస్సు

చర్ల, జూన్ 12 (విజన్ ఆంధ్ర): మండలంలోని 26 పంచాయతీలకు చెందిన ఆదివాసీ యువతను చైతన్యవంతులను చేసేందుకు, మన హక్కుల పరిరక్షణే లక్ష్యంగా తుడుందెబ్బ రాష్ట్ర స్థాయి సమిష్టి సమావేశం జూన్ 21న ఎదురుగుట్టల వేదికగా జరగనుంది, ఈ సమావేశానికి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

ఈ కార్యక్రమం గురించి తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు వాసం



మునలయ్య మాట్లాడుతూ ఆదివాసీ యువత తమ హక్కుల పట్ల, చట్టాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు, 1/59, 1/70 చట్టాల అమలు మరియు వాటిపై యువతకు అవగాహన కల్పించడం.,ఎస్టీ జాబితాలో అక్రమంగా చేర్చిన లంబాడీల సమస్యపై సమగ్ర చర్చ ,,1960 షెడ్యూల్డ్ వడ్డీ నిషేధ చట్టం ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ వలసలను ఏ విధంగా అడ్డుకోవాలో దిశానిర్దేశం, ప్రతి ఆదివాసీ గూడెంలో, ప్రతి ఇంట్లో ఒక ఉద్యమ వీరుడు తయారయ్యేలా యువతను ప్రోత్సహించడం,

### అధికారుల నిర్లక్ష్యంపై పోరు

ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని విస్మరిస్తున్న అధికారుల తీరును ఎండగట్టడం, చట్టబద్ధమైన హక్కుల కోసం భవిష్యత్తులో చేయాల్సిన ఉద్యమ కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించనున్నారు,మన జాతికి చెందిన ఉద్యమ వీరులను స్ఫూర్తిగా తీసుకుని, ఆదివాసీల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు యువత పెద్ద సంఖ్యలో తరలిరావాలని తుడుందెబ్బ నాయకులు కోరారు,?సమావేశానికి విచ్చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్ ఆదివాసీ యువత ఘన స్వాగతం పలకాలని వారు పిలుపునిచ్చారు.

# రైతు భరోసా నిధుల పంపిణీలో సర్కారు నిర్లక్ష్యం

**- తక్షణమే విడుదల చేయాలి**

**- బిఆర్ఎస్ కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్**



?చర్ల, జూన్ 12 (విజన్ ఆంధ్ర): ?రాష్ట్రంలో వర్షాకాలం ప్రారంభమై, రైతులు సాగు పనుల్లో బిజీగా ఉన్నా రైతు భరోసా నిధుల ఊసే లేకపోవడంపై బిఆర్ఎస్ పార్టీ చర్ల కన్వీనర్ దొడ్డి తాతారావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మరిచిపోయి, అన్నదాతలను రోడ్డున పడేసిందని ఆయన ధ్వజమెత్తారు,ఎన్నికల సమయంలో ఎకరానికి రూ. 15 వేల భరోసా, కౌలు రైతులకు రూ. 10 వేల సాయం, పూర్తిస్థాయి రుణమాఫీ చేస్తామని నమ్మించి, అధికారంలోకి వచ్చాక మొండిచేయి చూపారని మండిపడ్డారు,గత మూడేళ్లలో అరకొరగా మూడు సార్లు మాత్రమే నిధులు జమ చేశారని, అదీ కూడా ఎకరం, రెండు ఎకరాలకే పరిమితం చేసి రైతుల కడుపు కొడుతున్నారని విమర్శించారు,గతంలో కేసీఆర్ పాలనలో వ్యవసాయ పనులు మొదలవ్వక ముందే రైతుల ఫోన్లకు 'టింగ్' మంటూ మెసేజ్‌లు వచ్చేవి, 66 లక్షల మంది రైతులకు రూ. 70 వేల కోట్లు అందించిన ఘనత కేసీఆర్‌ది అని గుర్తు చేశారు, 2018-2023 మధ్య 11 సార్లు రైతుబంధు అందించి, గిరిజన రైతులకు సైతం పట్టాలతో పాటు భరోసా ఇచ్చి రాజులను చేశారని ఆయన వివరించారు,నేడు ప్రభుత్వం వైఖరితో రైతులు మళ్లీ అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారని, ఆరుగాలం శ్రమించే రైతు పట్ల ఇంతటి నిర్లక్ష్యం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు,

వర్షాకాలం ఆరంభమైన తరుణంలో రైతులకు పెట్టుబడి సాయం అత్యంత అవసరమని, వెంటనే పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసి రైతులను ఆదుకోవాలని దొడ్డి తాతారావు డిమాండ్ చేశారు, లేనిపక్షంలో రైతుల పక్షాన పార్టీ తరపున పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు,



## కూకట్ పల్లి నూతన తహసీల్దారి కి శుభాకాంక్షలు తెలిపిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జూన్ 12: కూకట్ పల్లి నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అశోక్ కుమార్ నీ వెంకటేశ్వర నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఇతర నాయకులతో కలిసి శాలువతో సత్కరించి పూల బొకే అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలోని పలు సమస్యలు శ్రీధర్ రెడ్డి వివరించారు.కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి తో పాటు కాలనీలోని సీనియర్ నాయకులు ఈరెడ్డి దేవేందర్ రెడ్డి,ఎల్ల సంపత్ రెడ్డి, వెంకట్ రెడ్డి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ గోపాలో చేరి సేవా కార్యక్రమాలు చేయాలి

### - మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) స్థాపనకు 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా ప్రచురించిన “గోపా స్వర్ణధార” ప్రత్యేక సంచికను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తన మినిస్టర్ క్వార్టర్స్‌లో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, గౌడ్ సమాజంలో ఐక్యత, చైతన్యం మరియు సామాజిక బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో గోపా సంస్థ ఏర్పాటై ఐదు దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి కోసం గోపా చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు.

గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని విడుదల చేసిన “గోపా స్వర్ణధార” సంచిక సంస్థ చరిత్ర, సేవా కార్యక్రమాలు మరియు సమాజాభివృద్ధికి చేసిన కృషిని ప్రతిబింబిస్తోందన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న ప్రొఫెషనల్స్, వ్యాపారవేత్తలు మరియు మేధావులు గోపాలో సభ్యులుగా చేరి సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇంకా గోపాలో భాగస్వాములు కాని వారు కూడా సభ్యత్వం తీసుకొని సంస్థ మరింత పటిష్టంగా ఎదగడానికి సహకరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్, గౌడ హాస్టల్ అధ్యక్షులు మోతె చక్రవర్తి గౌడ్, గోపా ప్రధాన కార్యదర్శి జి.వి. శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి మొగిలి రఘునాథ్ గౌడ్, ఉపాధ్యక్షులు చెక్కిళ్ల మధుసూదన్ గౌడ్, డాక్టర్ గోపగాని ఆనంద్ గౌడ్, కారింగు భిక్షమయ్య గౌడ్, చీకూరి సత్యం గౌడ్, డాక్టర్ ఆర్. విద్యానంద గౌడ్, పి. శ్రీనివాస్ గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శులు, మరిపల్లి కళ్యాణ్ చక్రవర్తి గౌడ్ మరియు గూడెపురి సాయి వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు కూలీ రేటు రూ.800 పెంచాలి

**- ఉపాధి పనిలో రెండుసార్లు ఫోటో తీసే విధానం రద్దు చేయాలి**

**- వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సిహెచ్.జంగయ్య**

**- ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా**



ఇబ్రహీంపట్నం, జూన్ 12 (విజన్ ఆంధ్ర ) : ఉపాధి హామీ పనిలో రెండుసార్లు ఫోటో తీసే విధానం రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కాకి రమేష్, చాతాళ్ల జంగయ్య డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఇబ్రహీంపట్నం ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సూపర్ డెంట్ జంగయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కాకి రమేష్, చాతాళ్ల జంగయ్య మాట్లాడుతూ... ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు ప్రతిరోజు రెండుసార్లు ఫోటో తీయడం ద్వారా సిగ్నల్ రాకపోవడంతో కూలీలు ఇబ్బంది పడుతున్నారన్నారు. పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు చెల్లించాలన్నారు. జి.రామ్.జీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మ గాంధీ పేరుతో ఉన్న ఉపాధి చట్టాన్ని కొనసాగించాలన్నారు. పని ప్రదేశంలో నీళ్లు, నీడ కల్పించాలన్నారు. పెండింగులో ఉన్న మూడు వారాల డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం పూట మాత్రమే పనులు చేయించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.26 వేల జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామాల్లో సీనియర్ మేట్లను ఎఫ్.ఏ లుగా నియమించాలన్నారు. పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు కూలీ రేటు రూ. 800 పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉపాధి హామీ కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు సామేల్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు మేడిబాయ్ ఆనంద్, మండల సహాయ కార్యదర్శి దయ్యాల గణేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుగ్గరాములు, సిఐటీయూ జిల్లా నాయకులు తులసిగారి నర్సింహ, నాయకులు బండి సత్తన్న, యాదగిరి, చెరుకూరి నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు కూలీ రేటు రూ.800 పెంచాలి

- ఉపాధి పనిలో రెండుసార్లు ఫోటో తీసే విధానం రద్దు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సిహెచ్.జంగయ్య

- ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా



ఇబ్రహీంపట్నం, జూన్ 12 (విజన్ ఆంధ్ర ) : ఉపాధి హామీ పనిలో రెండుసార్లు ఫోటో తీసే విధానం రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కాకి రమేష్, చాతాళ్ల జంగయ్య డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఇబ్రహీంపట్నం ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సూపర్ డెంట్ జంగయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కాకి రమేష్, చాతాళ్ల జంగయ్య మాట్లాడుతూ... ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు ప్రతిరోజు రెండుసార్లు ఫోటో తీయడం ద్వారా సిగ్నల్ రాకపోవడంతో కూలీలు ఇబ్బంది పడుతున్నారన్నారు. పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు చెల్లించాలన్నారు. జి.రామ్.జీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మ గాంధీ పేరుతో ఉన్న ఉపాధి చట్టాన్ని కొనసాగించాలన్నారు. పని ప్రదేశంలో నీళ్లు, నీడ కల్పించాలన్నారు. పెండింగులో ఉన్న మూడు వారాల డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం పూట మాత్రమే పనులు చేయించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.26 వేల జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామాల్లో సీనియర్ మేట్లను ఎఫ్.ఏ లుగా నియమించాలన్నారు. పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు కూలీ రేటు రూ. 800 పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉపాధి హామీ కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు సామేల్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు మేడిబాయ్ ఆనంద్, మండల సహాయ కార్యదర్శి దయ్యాల గణేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుగ్గరాములు, సిఐటీయూ జిల్లా నాయకులు తులసిగారి నర్సింహ, నాయకులు బండి సత్తన్న, యాదగిరి, చెరుకూరి నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పూజ సామాగ్రీ దుకాణం వేలం పాట...

బోధన్, జూన్ 12 (విజన్ ఆంధ్ర): బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో కొబ్బరికాయల దుకాణము పూజా సామాగ్రి అమ్ముకొనుటకు రెండు సంవత్సర కాలానికి బహిరంగ లీజు వేలము పాట శుక్రవారం నిర్వహించారు.

లీజ్ లైసెన్స్ వేలము పాటలో నలుగురు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు.

సంవత్సరానికి 1,50,000 రెండు సంవత్సరాలకు గాను మూడు లక్షలకు దేవి గల్లి కి చెందిన రాజు అత్యధిక పాట పాడి దుకాణం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాములు, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సుజాతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సారంగపల్లి అడవిలో అస్థిపంజరం లభ్యం



మందమర్రి, జూన్ 12 (విజన్ ఆంధ్ర) : మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని సారంగపల్లి అటవీ ప్రాంతంలో శుక్రవారం గుర్తు తెలియని పురుషుడి అస్థిపంజరం లభ్యమైనట్లు మేకల కాపరి బాలయ్య పోలీసులకు తెలిపారు. సంఘటన ప్రాంతానికి చేరుకున్న పోలీసులు తల(పుర్రె),చేతులు,కాళ్ళ ఎముకలతో ఉన్న అస్థిపంజరాన్ని గుర్తించారు. క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించినట్లు పోలీసులు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ పేర్కొన్నారు.

# బీఎల్‌ఏలే కాంగ్రెస్ విజయానికి బలమైన పునాది

**కుత్బుల్లాపూర్‌లో బీఎల్ఏ అవగాహన, శిక్షణ సదస్సులో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**ప్రతి బూత్‌లో సమర్థవంతంగా పనిచేయాలి**

**ఎస్ఐఆర్ కార్యక్రమంలో బీఎల్ఏల భాగస్వామ్యం తప్పనిసరి**

**నకిలీ ఓటర్ల తొలగింపులో అధికారులతో సమన్వయం అవసరం**

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యం**



కుత్బుల్లాపూర్, జూన్ 12 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎన్నికల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏలు) పాత్ర అత్యంత కీలకమని మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లిలోని ఎస్ఎన్ఆర్ గార్డెన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన బీఎల్ఏ అవగాహన, శిక్షణ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఏ శిక్షణ కార్యక్రమ ఇన్‌చార్జి ఎం.ఏ. ఫహీమ్తో కలిసి పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్, పార్టీ నిర్మాణంలో బూత్ స్థాయి కార్యకర్తలే కీలక శక్తిగా నిలుస్తారని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ పట్ల నిబద్ధతతో, సమన్వయంతో పనిచేస్తూ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి బీఎల్ఏ తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ఓటరు జాబితాల పరిశీలనలో భాగంగా నకిలీ ఓటర్లను గుర్తించి తొలగించే ప్రక్రియలో బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు), ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, టీపీసీసీ అధ్యక్షుడు ముఖేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ సదస్సులో కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి హనుమంత్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భూపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్ రెడ్డి, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, వివిధ డివిజన్లకు చెందిన పార్టీ శ్రేణులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆటో కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



బెల్లంపల్లి జూన్ 12 విజన్ ఆంధ్ర రాష్ట్రంలోని 7.50 లక్షల మంది ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీను ఆటో కార్మిక సంఘాల నాయకులు మంచిర్యాల జిల్లా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు మొహమ్మద్ అభిప్రాష్, నాయకుడు రత్నం శ్రీనివాస్ కోరారు. శుక్రవారం 10 ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఆటో కార్మికుల ఆత్మఘోషను శాసనసభలో వినిపించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు మొహమ్మద్ అభిప్రాష్, నాయకుడు రత్నం శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు కోరారు.

## బెల్లంపల్లి అభివృద్ధికి ఎంపీ లాడ్స్ నిధులు కేటాయించాలని

**- ఎంపీ వంశీకృష్ణకు చైర్‌పర్సన్ దావ స్వాతి వినతి**

బెల్లంపల్లి, జూన్ 12 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి పనులకు ఎంపీ లాడ్స్ నిధులు మంజూరు చేయాలని బెల్లంపల్లి. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామితో కలిసి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను కలిసి వినతిపత్రం అందచేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి .

పట్టణంలో జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులు విద్యుత్ స్తంభాల మార్పిడి లేక ఆలస్యమవుతున్నాయని, వాటి షిఫ్టింగ్ కోసం రూ.1 కోటి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డుల్లో అవసరమైన బోర్‌వెల్లను మంజూరు చేసి తాగునీటి సమస్య పరిష్కారానికి సహకరించాలని కోరారు.



కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్‌గా మష్కుర్ అలీ ఖాన్



జన్నారం, జూన్ 12 (విజన్ ఆంధ్ర) : డిప్యూటీ తహసీల్దార్ గా మష్కుర్ అలీ ఖాన్ బాధ్యతలు చే పట్టారు. జన్నారం మండల డిప్యూటీ తహసీల్దార్ గా మష్కుర్ అలీ ఖాన్ ను నియమిస్తూ ఉన్నతాధి కారులు ఉత్తర్వులు జారీచేయడంతో శుక్రవారం రోజున ఆయన తహసీల్దార్ కార్యాలయంలో బా ధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఇక్కడ పని చేసిన డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో మష్కుర్ అలీ ఖాన్ నియమించబడ్డారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉదయ సముద్రం కాలువ పునరుద్ధరణకు అధికారుల హామీ

**- కాల్వ పూడ్చిన వారిపై కఠిన చర్యలు**

**- ఎన్ఆర్ఐ అమరేందర్ రెడ్డి సొంత ఖర్చులతోనే పైపులు: అధికారుల వివరణ**



చిట్యాల జూన్ 12(విజన్ ఆంధ్ర); చిట్యాల మండలం నేరడ గ్రామంలో ఉదయ సముద్రం కాలువను అక్రమంగా పూడ్చివేయడంతో ఆగ్రహించిన రైతులు శుక్రవారం పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న చిట్యాల తహసిల్దార్ విజయ్ కుమార్, ఇరిగేషన్ ఏఈ నవీన్ కుమార్, ఎస్సై రవికుమార్ తమ సిబ్బందితో కలిసి వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని కాలువను పరిశీలించారు. రైతులతో మాట్లాడిన అధికారులు, కాలువను వెంటనే పునరుద్ధరిస్తామని, పూడ్చివేతకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని స్పష్టం చేశారు. ఇరిగేషన్ నిబంధనల ప్రకారం ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక సిమెంట్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాల్సి ఉండగా, పక్కనే ఉన్న చిట్యాల-నేరడ రోడ్డుపై ఇప్పటికే బ్రిడ్జి నిర్మించారు. అయితే ప్రస్తుతం సమస్య తలెత్తిన గాజిరెడ్డిపల్లి-నేరడ రోడ్డు ఆ బ్రిడ్జికి 250 మీటర్ల దూరంలోనే ఉ ండటంతో నిబంధనల ప్రకారం కొత్తగా బ్రిడ్జి శాంక్షన్ కాలేదని, కానీ రైతులకు, బాటసారులకు కలుగుతున్న ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, అనుమతులు రాగానే నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. కొందరు ప్రభుత్వ తెచ్చిన సిమెంట్ పైపులు అమ్మినారు అని చెప్పడం సుద్దా అబద్ధమని ఎన్ఆర్ఐ దుబ్బాక అమరేందర్ రెడ్డి సొంత ఖర్చులతో సిమెంట్ పైపులను తెప్పించారని అధికారులు వివరణ ఇచ్చారు. అనంతరం రైతులు మాట్లాడుతూ, గ్రామంలో బావులు ఎండిపోయి బోర్లు ఎండిపోయి తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడి బ్రతువు కోసం పట్నం బాట పట్టేవారని, అలాంటి సమయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అప్పటి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఉదయసముద్రం ప్రాజెక్టు ఏర్పాటు చేసి రైతులకు పెద్దదిక్కుగా నిలిచారని కొనియాడారు. గ్రామానికి నీరు అందించే క్రమంలో ఉదయ సముద్రం నుండి కాలువ ఏర్పాటు చేసినా నేరడ గాజీరెడ్డి పల్లె కి వెళ్లే రహదారిలో రోడ్డు కి ఇరువైపుల కాలువ పూర్తేనా రోడ్డు కటింగ్ దగ్గర ఆలస్యం కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడి ఎన్నారై దుబ్బాక అమరేందర్ రెడ్డి వద్దకు విచ్చేసి తమ గోడు విన్నవించుకోగా వెన్ను వెంటనే స్పందించి తన సొంత నిధులతో కాల్వను పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. కాలువ ద్వారా గ్రామంలో నీరు అందడంతో కుంటలు, బోర్లు, బావులు జలకళ సంతరించుకున్నాయని, రైతుల పంట దిగుబడి పెరిగిందని వివరించారు. కానీ అది చూసి కొంతమంది ఒక ముగ్గురు ఉన్నారు నాయకులు అని చెప్పుకునే వాళ్ళు, రైతులని చెప్పుకునే వాళ్ళు ఓర్వలేక కాలువను పూడ్చివేసి పైపులు అమ్మివేశారని కల్లబొల్లి మాటలతో మీడియాలో డ్రామాలాడారని మండిపడ్డారు. అధికారులు స్వయంగా ఎన్ఆర్ఐ సొంత ఖర్చులతోనే పైపులు వచ్చాయని ధృవీకరించడంతో, అబద్ధపు ప్రచారాలు చేసే నాయకులు ఇప్పటికైనా అమాయక రైతులను మోసం చేయడం ఆపాలని హెచ్చరించారు. సమస్య పరిష్కారంపై స్పష్టత ఇచ్చిన అధికారులకు, సహకరించిన ఎన్ఆర్ఐ అమరేందర్ రెడ్డికి రైతులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, దుబ్బాక వెంకటరెడ్డి, గుట్ట కింది వెంకట్ రెడ్డి, వడ్డేపల్లి కోటయ్య, వడ్డగాని శంకరయ్య, కొండ కింది వెంకటరెడ్డి, గుత్తా యాదగిరి రెడ్డి, గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకటేశం, ఉపసర్పంచ్ మిరియాల మహేందర్, నాయకులు వడ్డగాని నరసింహ, వర్కాల గాలిబ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద నిర్వహణలో విశిష్ట సేవలకు నేతాజీ పురస్కారం

- అర్హులైన వ్యక్తులు, సంస్థల నుంచి నామినేషన్ల ఆహ్వానం
- విపత్తు నిర్వహణలో విశేష కృషికి జాతీయ స్థాయి గుర్తింపు
- స్వీయ, మూడవ పక్ష నామినేషన్లకు అవకాశం
- ఏడాది పొడవునా జాతీయ పురస్కారాల వేదికలో దరఖాస్తుల స్వీకరణ

కొంపల్లి, జూన్ 12 (విజన్ ఆంధ్ర): విపత్తు నిర్వహణ రంగంలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులు, సంస్థలను గుర్తించి ప్రోత్సహించేందుకు కేంద్ర గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రదానం చేసే నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆపద నిర్వహణ పురస్కారానికి నామినేషన్లు ఆహ్వానిస్తున్నట్లు కొంపల్లి సర్కిల్-56 డిప్యూటీ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి 23న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని ప్రకటిస్తారని పేర్కొన్నారు. విపత్తు నిర్వహణకు సంబంధించిన సిద్ధత, రక్షణ చర్యలు, సహాయక కార్యక్రమాలు, పునరావాసం, నివారణ, ప్రమాద ప్రభావాల తగ్గింపు, పరిశోధన, ఆవిష్కరణలు, సామర్థ్య వృద్ధి వంటి రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని ఈ పురస్కారం ద్వారా సత్కరిస్తారని తెలిపారు. వ్యక్తిగత విభాగంలో ప్రశంసా పత్రం, పతకం అందజేయగా, సంస్థాగత విభాగంలో ప్రశంసా పత్రం, ఫలకాన్ని ప్రదానం చేస్తారని వెల్లడించారు. నామినేషన్లు ఏడాది పొడవునా జాతీయ పురస్కారాల వేదిక ద్వారా స్వీకరిస్తారని, స్వీయ నామినేషన్లతో పాటు మూడవ పక్షం ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. విపత్తు నిర్వహణ రంగంలో విశేష కృషి చేసిన అర్హులైన వ్యక్తులు, సంస్థలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని మీడియా ప్రతినిధులను డిప్యూటీ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## యాప్ ద్వారానే యూరియా కొనుగోలు చేయాలి



నల్లబెల్లి జూన్12 (విజన్ ఆంధ్ర): రైతులు వ్యవసాయ సాగు కోసం ఉపయోగించే యూరియా, ఎరువులను సంబంధిత ఫర్టిలైజర్ యాప్ ద్వారానే కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి బన్న రజిత రైతులను కోరారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశానుసారము ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ దుకాణాల యజమానులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ యజమానులకు పలు సూచనలు చేశారు. ప్రతి విక్రయంపై తప్పనిసరిగా రైతుకు రసీదు ఇవ్వడంతో పాటు స్టాక్ రిజిస్టర్ ను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు నానో యూరియా, నానో డీఏపీ వాడాలని అవగాహన కల్పించాలన్నారు. ప్రతి రైతుకు వారికి ఉన్న వ్యవసాయ భూమిని బట్టి యూరియా బస్తాలు అందుబాటులో ఉంటాయని అదనంగా యూరియా బస్తాలు ఇవ్వడం కుదరదని స్పష్టం చేశారు. నకిలీ విత్తనాల విక్రయాలు జరిపినా, ప్రోత్సహించినా ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఆ షాపు యజమానులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. యూరియా బస్తాలు బ్లాక్ మార్కెట్ కు తరలించి అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అన్నదాతలు వ్యవసాయ శాఖ సూచనకు అనుగుణంగా సాగులో ఎరువులు వాడాలన్నారు. అనంతరం ఇటీవల బదిలీపై వెళ్లిన వ్యవసాయ విస్తరణ అధికారులను ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులతో పాటు ఫర్టిలైజర్ షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తన విక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- ఫెర్టిలైజర్ దుకాణాలపై ప్రతిరోజూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్.
- ప్రతి షాపులో లైసెన్స్, స్టాక్, ధరల వివరాల ప్రదర్శన తప్పనిసరి.
- సేవాలాల్ సేన సమావేశంలో ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు.



టేకులపల్లి జూన్ 12 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్న నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ శాఖ అధికారులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు.

జిల్లా కేంద్రంలో నిర్వహించిన సేవాలాల్ సేన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు నామమాత్రంగా జరుగుతున్నాయని, దీంతో నకిలీ విత్తన మాఫియా యథేచ్ఛగా వ్యవహరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహించడం కాకుండా, ప్రతిరోజూ మండలాల వారీగా పర్యటిస్తూ నిరంతర నిఘా కొనసాగించాలని కోరారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వయంగా రంగంలోకి దిగి ఫెర్టిలైజర్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారి లైసెన్సులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ప్రతి ఫెర్టిలైజర్ దుకాణంలో ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. వాటిలో లైసెన్స్ వివరాలు, విక్రయానికి అనుమతి పొందిన విత్తన కంపెనీల పేర్లు, అందుబాటులో ఉన్న విత్తన రకాలు, స్టాక్ వివరాలు, ధరలు మరియు సంబంధిత అధికారుల ఫిర్యాదు నంబర్లు తప్పనిసరిగా ప్రదర్శించాలని కోరారు.

ముఖ్యంగా పత్తి విత్తనాల విక్రయంలో అనుమతి పొందిన కంపెనీల విత్తనాలే విక్రయిస్తున్నారా అనే అంశంపై ప్రతిరోజూ పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రైతులు భారీ పెట్టుబడులతో సాగు ప్రారంభించే ముందు నకిలీ విత్తనాల బారిన పడకుండా ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ముందస్తు చర్యలు చేపట్టి రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, సేవాలాల్ రైతు సేన నాయకులు ధరావత్ కృష్ణ నాయక్, బానోతు నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలకు పంపుదాం

- ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బానోత్ లక్ష్మా పిలుపు



టేకులపల్లి జూన్ 12 (విజన్ ఆంధ్ర ).: ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారి కలలకు రెక్కలు తొడగాలని తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మా పిలుపునిచ్చారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ, చిన్నారుల హక్కులను పరిరక్షించడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై సమాజంలో అవగాహన పెంపొందించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రతి చిన్నారికి చదువుకునే హక్కు, ఆడుకునే హక్కు, సురక్షితమైన బాల్యాన్ని గడిపే హక్కు ఉందన్నారు. అయితే పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక అసమానతల కారణంగా ఇంకా అనేక మంది చిన్నారులు బాల కార్మికులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రతి పౌరుడు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని కోరారు. పనిలో ఉన్న చిన్నారులను గుర్తించినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందించడం కూడా సామాజిక బాధ్యతేనని పేర్కొన్నారు. చట్టాలు ఉన్నప్పటికీ హోటళ్లు, టీ దుకాణాలు, ఇటుక బట్టీలు, వ్యవసాయ రంగం, పరిశ్రమలు, గృహ పనులు వంటి అనేక రంగాల్లో బాల కార్మికులు కొనసాగుతున్నారని చెప్పారు. చిన్నారి చేతిలో పుస్తకం ఉండాలని, పనిముట్టు కాదని పేర్కొన్నారు. బాల్యం పనికోసం కాదు.. బంగారు భవిష్యత్తు కోసం. ప్రతి చిన్నారిని పాఠశాలకు పంపుదాం... వారి కలలకు రెక్కలు తొడుగుదాం. బాల కార్మిక వ్యవస్థ లేని సమాజమే నిజమైన అభివృద్ధి చెందిన సమాజం" అని బానోత్ లక్ష్మా అన్నారు.

# మోదీ 12 ఏళ్ల పాలన చారిత్రాత్మక విజయాలకు నిదర్శనం: తొండ రవి

చేవెళ్ల, జూన్ 12 (విజన్ ఆంధ్ర): ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలన చారిత్రాత్మక విజయాలకు నిదర్శనంగా నిలిచి దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిందని తొండ రవి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి అగ్రపల్లి అశోక్ ఆధ్వర్యంలో ఆత్మనిర్భర్ మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు తొండ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలన అభివృద్ధి, సుపరిపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, జాతీయ భద్రత, డిజిటల్ విప్లవం, మౌలిక వసతుల కల్పనలో కేంద్ర ప్రభుత్వం విశేష ఫలితాలు సాధించిందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశం వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. జన్ విశ్వాస్, వికాస్, జన్ కళ్యాణ్ స్ఫూర్తితో సాగుతున్న ఈ 12 ఏళ్ల సేవా ప్రస్థానం దేశ అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ బోర్డు మెంబర్ సామ మాణిక్య రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ దేవుని శర్వలింగం, జిల్లా సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, నాయకులు గోనూరి శంకర్ గౌడ్, వెంకటేష్ పాగ, ఎదిరే శ్రీశైలం, సామ కృష్ణారెడ్డి, మల్గారి మధుకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, జయసింహారెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, అల్లాడ అభిశేఖర్ రెడ్డి, వడ్డేగని, నరేష్, చాకలి శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, వడ్ల అక్షయ్, కరుణాకర్ గౌడ్, రవి, మధుమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.